## విషయసూచిక


| | | |
|---|---|---|
| జీవనమంతయు... | చీఫ్ ఎడిటర్ | 3 |
| సాక్ష్యము | డేవిడ్ దేవకుమార్, హైదరాబాద్ | 4 |
| కొడవటికంటి రచనలు | హన్నాకృప డెస్క్ | 5 |
| క్రిస్మస్ పద్యాలు | పంపినవారు - శ్రీమతి సుమతి చక్రవర్తి | 6 |
| గిద్యోనీయులు | శ్రీ కోట సత్యకీర్తి, నెల్లూరు | 7 |
| జెరోము | హన్నాకృప డెస్క్ | 8 |
| గర్భసంచి తీసివేశారు... | హన్నాకృప డెస్క్ | 10 |
| ఎవడును ఇద్దరు యజమానులకు... | హన్నాకృప డెస్క్ | 11 |
| తల విలువ | లియో టాల్‌స్టాయ్ | 12 |
| విశ్వాసము... | కొడవటికంటి | 16 |
| డిసెంబరు నెల ప్రశ్నలు | శ్రీ పంతగాని గ్రేషియస్, ఏలూరు | 19 |
| నిజమైన సాక్ష్యము... | శ్రీమతి విద్యావతి ప్రసాద్, విజయవాడ | 20 |
| నా ఏడ్పును- ఆనంద... | యస్.తాయప్పన్ | 22 |
| వాక్యంలోని వనితలు | శ్రీమతి దానం మెర్సీ ఇశ్రాయేలు | 24 |
| శ్రీమతి ఆలూరి నిర్మలాదేవి | ఛీఫ్ ఎడిటర్ | 25 |
| హెచ్.ఐ.వి. | హన్నాకృప డెస్క్ | 26 |
| యేసు ప్రేమను..... | బ్రదర్.కె.రత్నకుమార్,ఒలీవ మినిస్ట్రీస్ | 27 |
| యేసుకథ | కొడవటికంటి | 29 |
| న్యూస్ | హన్నాకృప డెస్క్ | 31 |



**కొడవటికంటి సామ్యేల్ రాజేంద్ర**

చీఫ్ ఎడిటర్, హన్నాకృప

పోస్ట్‌బాక్స్ - 51, డోర్ నెం.54-1-23(ఎ)

కృపాదానంవీధి, క్లాపేట, ఒంగోలు-523 001

**9866716506**


**సంవత్సర కానుక : రూ. 200/**


ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **10957294362**

బ్రాంచి నెం. : 0890 స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ఆన్‌లైన్ అకౌంట్ నెం. : **19331010003891**

బ్రాంచి నెం. : ఆంధ్రాబ్యాంక్

అకౌంట్ హోల్డర్ : కె. సామ్యేల్ రాజేంద్ర


# HANNA KRUPA ®

**Christian Devotional Monthly Magazine**


సంపుటి : 15 సంచిక : 7/2013


THE UNITED NATIONAL CHURCH OF INDIA 1958

**ప్రభువగు యెహోవాయే నాకు బలము**


క్రమ సంఖ్య : 163



Editor :

**Rev. Nathaniel R.Kodavatikanti** B.Th.,M.A.,M.Phil

Gen Secretary,UCLI, Ongole

Hon. Editor :

**Dr. Z.C. Devadanam,**

Former Treasurer, National Council of Churches in India, Kurnool

Hon. Advisor :

**Sri. Yadavalli Prasada Rao**

Joint Director - Pay & Accounts, Hyderabad

**Mr. Nimmagadda Bindhu Sudheer,M.CA.**

Patrons :

**Dr. Y.S. Purushotham Reddy**

Spdt. Sri Rajareddy Hospital, Pulivendula

**Sri. M.Shalem Vikranth Vardhan**

Director, Good News Messengers, Guntur

**Dr. Pikkili Hussenaiah**

Sri Parvathi Nursing Home, Besthavaripeta

**Smt. Mahasamudram (Katta)**

**Nageswari Bhaskar, M.Sc., H.Sc.,Hyd.**

**Smt. K. Victoria Rukmini,** B.A.,B.Sc,B.Ed.
Rtd.H.M., Markapuram

**Office Incharge : K. Vani Jessi,Ongole**

# జీవనమంతయు...



మరియు యోబు తన స్నేహితుల నిమిత్తము ప్రార్థన చేసినప్పుడు యెహోవా అతని క్షేమస్థితిని మరల అతనికి దయచేసెను. యోబు 42:10

యోబు యదార్థపరుడును న్యాయమంతుడునై దేవుని యందు భయభక్తులు కలిగి చెడుతనమంతయు విసర్జించినవాడు.

భూమి మీద అతనివంటివాడెవడును లేడు అని యోబును గూర్చి సాక్ష్యమిచ్చినవాడు సృష్టికర్తయైన దేవుడే!

అతనిని దేవుడు సాతానుచే సంవత్సరము రోజులు పరీక్షించినప్పుడు అతను పరీక్షకు నిలబడ్డాడు. దేవుడు అతనికి కనబడ్డాడు.

అతని స్నేహితులు అతని మీద చేసిన అనుచిత వ్యాఖ్యానముల నిమిత్తము దేవుడు వారిని శిక్షించకుండా లంటే – మీ అవివేకమును బట్టి మిమ్మును శిక్షింపక యుండునట్లు నేను (దేవుడు) అతనిని మాత్రము అంగీక రించెదను అన్నాడు. తర్వాత యోబు తన స్నేహితుల నిమిత్తము ప్రార్థన చేసినప్పుడు యెహోవా అతని క్షేమస్థితిని మరల అతనికి దయచేసెను. 42:10

యోబు స్నేహితులు అతనిమీద నిందలు వేశారు. శరీరరీతిలో అతను మహాశ్రమలో – నడినెత్తి మొదలుకొని అరికాలు వరకు బాధ కల కురుపులతో ఉన్నాడు. అయినా అతని స్నేహితులు తీక్షణమైన నిందారోపణ చేసారు. నీ భక్తి నీకు ధైర్యము పుట్టించదా? అన్నారు. అతని మీద కొంచెమైనా జాలి చూపలేదు. వారి మాటలకు యోబు వారిమీద మనోక్లేశము కలిగియున్నాడు. తన హృదయములో వారిని క్షమించలేకపోతున్నాడు.

ఇప్పుడు యోబు ఆశీర్వదించబడాలి. అలా జరగాలంటే దేవుని కట్టడ ప్రకారం జరగాలి. మా యెడల తప్పిదమును చేసిన మా ఋణస్థులను మేము క్షమించియున్న ప్రకారము మా ఋణములను క్షమించుము.

మనము ఎవరి గురించి అయినా ప్రార్థన చేసినప్పుడు వారి యెడల మన హృదయములో ఉన్న ఆయాసము – మాయమైపోతుంది. ఇతరులను మనం హృదయపూర్వకముగా క్షమించినప్పుడే దేవుని ఆశీర్వాదములు మన మీదకు వస్తాయి.

ఇది దేవుని చట్టము.

యోబు తన స్నేహితుల నిమిత్తము ప్రార్థన చేసినప్పుడు... అదే విధముగా మనము దేవుని దీవెన ఆర్థికముగా, మనకు రావలసిన దీవెన పొందాలంటే మనం ఇతరులకు ఇవ్వాలి, దేవునికి ఇవ్వాలి. కైసరువి కైసరుకును, దేవునివి (దేవునికివ్వాలని) దేవునికిని చెల్లించుడి. చట్ట ప్రకారము మనం దేవునికి చెల్లించవలసినవి పైసలతో సహా చెల్లించకుంటే చట్టము మనలను ఆశీర్వాదములోనికి నడిపించదు.

అందుకే దేవునికి భయపడుతున్నవారు ప్రార్థనలకు ఉపవాసప్రార్థనలకు ముందున్నవారు, తమ అట్టహాసము చూపుటకు ప్రేమవిందులు చేసేవారు, అందరు ఆర్థిన ఇబ్బందులతో ఉన్నారు. అప్పుల ఊబిలో ఉన్నారు. మనలను చూసి ప్రభువు విచారపడుచున్నారు. ఈ బాధలలో నుండి నువ్వు బయటపడటానికి సూచనలు నా గ్రంథము నందున ఉన్నవి కదా! వాటిని ఎందుకు ఆచరించవు? అంటున్నాడు.

ఎందుకు మలాకి గ్రంథము 3:10లో – దీనిచేసి మీరు నన్ను శోధించినయెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి – పట్టజాలనంత విస్తారముగా దీవెనలను క్రుమ్మరించెదను అనిన మాటను నమ్మడు. ఎందుకు నమ్మరు? దేవుని యెడల విశ్వాసము లేదు కనుక. దేవుడు మన ఆర్థిక వ్యవస్థను మనకు అనుకూలముగా త్రిప్పే శక్తిగలవాడని నమ్మరు కనుక.

మీరు మనుష్యుల అపరాధములను క్షమింపకపోయినయెడల మీ తండ్రియు మీ అపరాధములకు

**తరువాయి భాగం 7వ పేజీలో**

# శ్రీ॥శే॥గూటం జాన్ తాతయ్య రోబీనమ్మగారలు

**- శ్రీమతి మెర్సీ ఇశ్రాయేలు, నెల్లూరు**

మా తల్లిదండ్రులు గూటం జాన్ తాతయ్యగారు, రోబీనమ్మగారు. నాన్నగారి స్వస్థలం తూర్పు గోదావరి జిల్లా, అమలాపురం తాలూకా, గంటి పెద్దపూడి గ్రామం. వారి తాతగారికి అయిదుగురు కుమారులట. వారికి పంచపాండవుల పేర్లు పెట్టుకున్నారు. ధర్మరాజు, భీముడు, అర్జునుడు, నకులుడు, సహదేవుడు. అందులోను మా నాన్నగారు అర్జునుడికి పుట్టిన రెండవ కుమారుడు. అర్జునుడి పిల్లలంతా దేవుని నమ్ముకొని దేవుని బిడ్డలయ్యారు. నాన్నగారు డ్రాయింగ్ టీచరుగా పనిచేసేవారు. అమ్మ ఊరు అమలాపురం. బూల డేనియల్ శాంతమ్మ గార్ల ప్రథమ పుత్రిక. అమలాపురం లోనే ఉండేవారు నివాసం. 22-12-1922న వారి వివాహం జరిగింది.

నాన్నగారు దేవుని సేవలో గొప్ప ఆసక్తి గలవారు. డ్రాయింగ్ టీచరుగా పనిచేస్తూనే దేవుని సేవే ముఖ్యమైనదిగా యెంచి గ్రామాలు తిరిగి సువార్తనందించారు. ఆ కాలంలో బస్‌లు కూడ ఎక్కువగా లేవు. అవి కూడ "బొగ్గు బస్సులు". ఇక రెండెద్దుల బండి, గుఱ్ఱపు బండి. లేదా నడిచివెళ్ళాల్సిందే! అయినా నాన్నగారు ఎప్పుడూ వెనుకంజ వెయ్యలేదు. అలాగే ఎందరో కూడ నడిచి వెళ్ళి చిన్న చిన్న పల్లెటూర్లలో సువార్త ప్రకటించి ఎన్నో ఆత్మలను దేవుని యొద్దకు నడిపించారు. కొన్ని ఊర్లలో సంఘాలు కూడా ఏర్పరచి ఆలయాలు కట్టించారు. కోడూరుపాడు, విలసవెల్లి, అయినవెల్లి, బొద్దమిల్లిపాడు, వెంద్రుకొన మొదలగు ఊర్లలో సంఘాలు సమకూర్చడమే కాక అక్కడి పేద ప్రజలకు చాలా సాయమందించేవారు. డబ్బులు, బట్టలు మరి ఇంకా వారికి ఏమి అవసరమో అది నిత్యమూ అందిస్తూనే ఉండేవారు. ఎంతోమందికి ఇలా సహాయం అందిస్తూ ముందుకు సాగేవారు. సాయంకాలం "మేట్నీ" సినిమా విడిచిపెట్టే సమయానికి సినిమాహాల్ దగ్గర నిలుచుండి అందరికీ కరపత్రాలు పంచి పెడుతూ ఉండడం నాన్నగారికి చాలా ఇష్టమైన సేవ. ఒక్కోసారి ఎంత సమయంలో కూడ ఒక చేత్తో గొడుగు పట్టుకొని మరో చేతితో కరపత్రాలు పంచేవారు. నాన్నగారు ఎప్పుడూ దేవుని సేవలో కనబడుతూ ఉండడడం చూచి కొంతమంది ఈయనే యేసుప్రభువు అనుకొనేవారేమో! ఒకసారి చిన్నప్పుడు నాన్నగారి చెయ్యి పట్టుకొని నేనూ బజారుకి వెళ్తున్నాను. ఎవరో చిన్న పిల్లవాడు "అదుగో యేసుప్రభువు వెళ్తున్నాడు" అన్నారు. నేను వెనుతిరిగి చూశాను. అందరూ ఇటే చూస్తున్నారు. నాన్నగారితో చెప్పాను. అప్పుడు నాన్నగారు దేవునికి స్తోత్రం అనుకుంటూ ముందుకు సాగిపోయారే గాని ఇంకేం అనలేదు. వెనుకకు తిరిగి చూడలేదు. నాన్నగారు చాలా గర్వంగా ఫీలవుతారని అనుకున్నాను. గాని మామూలుగా వెళ్ళిపోతున్నారు. నేను మాత్రం అబ్బో చాలా గొప్పగా ఫీల్ అయిపోయాను. అంతటి సేవసక్తి గల మా నాన్నగారికి మా అమ్మ తగిన సహచరిణి. ఇద్దరూ కలిసి మరింత యెక్కువగా సేవలో ముందుకు సాగిపోయారు.

ముగ్గురు కుమారులు, ఆరుగురు కుమార్తెలతో మాది ఒక పెద్ద కుటుంబంగా ఉండేది. పెద్ద కుటుంబం అయినా మా తల్లిదండ్రులు దేవుని సేవలో వెనుకంజ వేయలేదు.

అమ్మకు పెళ్ళయ్యే నాటికి 17 సంవత్సరాలు. 12 సంవత్సరాలకే రక్షణ పొందింది. అప్పటినుండే గొప్ప ప్రార్థనా పరురాలు. ఉపవాసాలతో కూడిన ప్రార్థనలు చేస్తూనే ఉంటుంది. ఎప్పుడూ కన్నీటి ప్రార్థనలే! దేవుని యందు భయభక్తులు ఆమె నరనరాల్లో జీర్ణించిపోయాయి. అందుకే ఆమె ఏ సమస్య వచ్చినా, ఏ కష్టం వచ్చినా ధృడంగా, స్థిరంగా ఉంటుంది. ఆమె ప్రార్థనలే ఆమెకు బలం. అమ్మ చదివింది ఆరోక్లాసు. అయినా బైబిలు జ్ఞానం అనంతం! బైబిలు వచనాలు సందర్భానుసారంగా సమయానికి చెప్పగల శక్తి ఆమెకు దేవుడిచ్చిన జ్ఞానం.

శ్రమలో, బాధలో వ్యాధిలో ఉండేవారిని దర్శించడానికి అందరికంటె ముందుండేది. వారి

అవసరాలకు తగినట్టు డబ్బులూ, బియ్యమూ బట్టలూ ఎవరికీ తెలియకుండానే వారికి అందించేది. నీ కుడిచేయి చేయునది ఎడమ చేతికి తెలియక ఉండవలెను (మత్తయి 6:3) అందుకేనేమో అలా ఇచ్చేది. ఎవరైనా శ్రమలకు కృంగిపోతుంటే వారిని వాక్యం ద్వారా హెచ్చరించి ధైర్యపరిచేది.

నేను నీ కట్టడలను నేర్చుకొనునట్లు
శ్రమనొంది యుండుట నాకు మేలాయెను. కీర్త 119:71
శ్రమ కలుగక మునుపు నేను త్రోవ విడిచితిని.
ఇప్పుడు నీ వాక్యము ననుసరించి నడుచుకొనుచున్నాను. కీర్త 119:67

ఎవరైనా చనిపోయినపుడు అందరి కంటె ముందుగా ఆ ఇంటికి వెళ్ళి వారిని ఓదార్చడం అమ్మకు అలవాటు. ఎన్నోసార్లు వారిని దర్శించి వారు కోలుకొనేవరకు వారిని దేవుని వాక్యంతో హెచ్చరిస్తూ ధైర్యం చెప్తూ ఉండేది. వారికి అన్నం కూరలు వండి పంపుతూ ఉండేది. దానిని "అంగలార్పు ఆహారం" అని అంటుండేది. ఆ మాట యిర్మీయా 16:7లో ఉంది. "చచ్చినవారిని గూర్చి జనులను ఓదార్చుటకు అంగలార్చు ఆహారము ఎవరును పంచిపెట్టరు". వారు ఎవరైనా దగ్గర బంధువులైనా, తెలియని వారైనా, ఎవరైనా గాని దుఃఖంలో ఉన్నవారిని ఓదార్చడమే, ఆదరించడమే అమ్మకు ముఖ్యం!

గొప్ప సేవాసక్తి కలిగిన నాన్నగారికి ఎప్పుడూ సేవలోనే ఉండాలనుకొనే అమ్మ తోడవడం మరింత సేవా కార్యక్రమాలు చేయడానికి తోడ్పడింది.

ఆ కాలంలో 'తీర్థము' (తిరునాళ్ళు లేక జాతర) జరుగుతూ ఉండేవి. ముఖ్యంగా కోటిపల్లి తీర్థం అది వస్తే వేలాది ప్రజలు గోదావరి స్నానం, పూజలు చేయడానికి వచ్చేవారు. వారందరికీ సువార్త ప్రకటించాలని అమ్మ, నాన్నగారికి అభిలాష. ఇప్పటి లాగా సువార్త ప్రచారానికి ఆటంకాలు ఉండేవి కావు. బహిరంగంగా సువార్త ప్రకటించేవారు. చాలామందిని మా తల్లిదండ్రులే తీసుకొని వెళ్ళేవారు. అమలాపురంకి పదిమైళ్ళ దూరంలో ముక్తేశ్వరం అని ఒక ఊరు ఉంది. ఆ ఊర్లో గోదావరి గట్టున ఈ తీర్థం జరిగేది. గోదావరి అవతల గట్టున కోటిపల్లి. అటువైపు ఇటు వైపు జనం తండోప తండాలుగ వచ్చేవారు. అక్కడికి వెళ్ళి సువార్త చెప్పడానికి ఇష్టపడే వాళ్ళందరికి నాన్నగారే దారి ఖర్చులు పెట్టేవారు. మా ఇంట్లో ఒక పెద్ద డేరా ఉండేది. అది చాల పెద్దది. దానిని ముందు రోజే తీసుకొని వెళ్ళి అక్కడ ఆ డేరా వేసి సువార్తికులందరికి భోజనాలు తయారు చేసేవారు అమ్మ స్వయంగా పప్పులు, కూరగాయలు, బియ్యం, నూనె మొదలగువన్నీ సమకూర్చి కొంతమంది స్త్రీలతో కలిసి వంటలు తయారుచేసేవారు. అక్కడికి వచ్చిన సువార్తికులందరికి వారి ఖర్చులు మాత్రమే కాక భోజన సదుపాయాలు కూడ అమర్చి ఎంతోమంది ద్వారా ఎంతోమందికి సువార్తనందించేవారు. అప్పుడు చాలా ఖర్చు అయ్యేది. దేనికీ మా తల్లిదండ్రులు వెనుదీయలేదు.

నాన్నగారు డ్రాయింగ్ టీచరుగా చేస్తున్నా ఆ కాలంలో ఆ ప్రాంతంలో విరివిగా సాగుతున్న లేస్ వ్యాపారం చేసేవారు. ఇంత గొప్ప సేవ చేస్తున్న మా తల్లిదండ్రులకు ఆర్థికంగా కూడ దేవుడు ఆశీర్వదించాడు. దేవుని సేవకొరకు పేదల కొరకు యెక్కువగా ఇచ్చి ఎంతో ఆనందపడుతూ ఉండేవారు. "దీని చేసి నన్ను శోధించిన యెడల నేను ఆకాశపు వాకిండ్లను విప్పి, పట్టజాలనంత విస్తారముగా దీవెనలు కుమ్మరించెదను (మలాకి 3:10) ఆయన వాగ్దానం ప్రకారం దేవుడు మా తల్లిదండ్రులను మంచి ఇళ్ళు, పొలాలతో ఇంకా అనేక విధాలుగా ఆశీర్వదించాడు. వారు వర్ధిల్లిన కొలది ధారాళముగా అనేకులకు అందించి సేవలో ఆనందించారు. వెదజల్లి అభివృద్ధి పొందువారు కలరు. తగిన దానికన్నా తక్కువ ఇచ్చి లేమికి వచ్చు వారు కలరు. సామె 11:24. ఇంటిలో ఎప్పుడూ మనుష్యుల సందడే. బంధువులు, మిత్రులు వచ్చేవపోయే అతిధులతో కళకళ లాడుతూ ఉండేది. ఎంతమంది పనివాళ్ళూ, పాలేర్లు, రైతులు ఉన్నా అమ్మ ప్రొద్దున్నే లేచి ప్రార్థన ముగించుకొని చీపురు పట్టుకొని వీధి వాకిలి తనే స్వయంగా ఊడ్చేది. పెద్ద రుబ్బురోలు ఉండేది మా ఇంట్లో. దానిని తానే స్వయంగా కడిగి పప్పు రుబ్బేది.

**(సశేషం)**

# ఎవడును ఇద్దరు యజమానులకు దాసుడుగా ఉండనేరడు

నీవు ప్రముఖుడవుగా ఎంచబడుటకు ఆత్మ మన జీవితములోనికి ప్రవేశించునప్పుడు ఇదంతా అంతరంగములో ప్రారంభమైన విప్లవము. ప్రసిద్ధి చెందిన గుత్తదారుడైన జక్కయ్య ఇంటిలోనికి యేసు వెళ్ళినపుడు ఫలితము అద్భుతమైనదిగా ఉండెను. క్రీస్తు యొక్క ఉదారత్వమునకు జక్కయ్య అమితముగా ఆకర్షించబడెను. అప్పుడతడు "నేనెవని యొద్దనైనను అన్యాయముగా దేనినైనను తీసుకొనినయెడల, అతనికి నాలుగంతలు మరలా చెల్లింతును. ఇదిగో ప్రభువా! నా ఆస్థిలో సగము బీదల కిచ్చుచున్నానని" చెప్పెను. యేసు వ్యాఖ్యానము జ్ఞానోపదేశము నేడు ఈ ఇంటికి రక్షణ వచ్చియున్నదని సూచించుచున్నది (లూకా 19:1-9). మనిషి యొక్క మారుమనస్సునకు కొలబద్ధ ధనసంపద వైఖరిలో వచ్చిన మార్పు. జ్ఞానవాక్కులతో కూడిన సలహాలు అపోస్తలుడైన పౌలు ఎఫెసునందు నూతనముగా మార్పునొందిన విశ్వాసులకు ఇచ్చినపుడు ఈ క్రింది వచనము తన మనసులో ఉండినదని నేననుకొనుచున్నాను. దొంగిలువాడు ఇకమీదట దొంగిలక అక్కరగల వానికి పంచిపెట్టుటకు వీలు కలుగు నిమిత్తము తన చేతులతో మంచిపని చేయుచు కష్టపడవలెను (ఎఫెసి 4:28). సంపాదన అను తత్వము గల మనిషి ఇప్పుడు ఇచ్చుటకు ప్రారంభించును పనిచేయక సోమరియైన ఇతరులను దోచుకొనువాడు ఇప్పుడు ఇతరులకు ఇచ్చుటకు శక్తిగలవాడగుటకు పనిచేయును. నూతనమైన వైఖరికి అది ఏ విధముగా ఉండును.

దేవునికి లెక్కనప్పగించవలెనన్నట్లు మనలను మనము చూచుకొందము. ఈ అంశము మీద అపోస్తలుడైన పౌలు చెప్పినది వినుము. ఒక స్థితిలో పౌలు ధనవంతుడై యుండి ఉండాలి. ఆ విధముగా ఉండకపోయిన యెడల రోమా పౌరుడిగా ఉండి ఉండేవాడు కాడు. "ఇహమందు ధనవంతులైన వారు గర్విష్టులు కాక అస్థిరమైన ధనమునందు నమ్మిక యుంచక, సుఖముగా అనుభవించుటకు సమస్తమును మనకు ధారాళముగా దయచేయు దేవుని యందే నమ్మిక యుంచుడని ఆజ్ఞాపించుము. వారు వాస్తవమైన జీవమును సంపాదించుకొను నిమిత్తము రాబోవు కాలమునకు మంచి పునాది తమ కొరకు వేసుకొనుచు మేలు చేయువారును, సత్క్రియలు అను ధనము కలవారును, ఔదార్యము కలవారును తమ ధనములో ఇతరులకు పాలిచ్చు వారునై యుండవలెనని వారికి ఆజ్ఞాపించుము" (1తిమోతి 6:17-19).

నాకు ధనము ఎక్కువగా ఉన్ననూ తక్కువగా ఉన్ననూ అది ఆవశ్యకము కానిది. క్రైస్తవునిగా నా రాబడిలో కొంత భాగము దేవునికి ఇవ్వవలసియున్నది. యూదులు దశమభాగమును ఇచ్చెడివారు. క్రైస్తవులు అంతకంటే తక్కువగా ఎట్లివ్వగలరు? (అతడు పెన్షను విద్యార్థిగాని) ఇచ్చుట అనునది ఒక బాధ్యత కాదు గాని ప్రభువు యెడల ఒకనికున్న ప్రేమను ప్రత్యక్షపరచునది. మాసిదోనియాలోనున్న క్రైస్తవుల గురించి పౌలు ఈ విధముగా వ్రాయగలిగాడు. మాసిదోనియా క్రైస్తవులు చాలా కఠినమైన శ్రమలగుండా వెళ్ళుచున్నప్పటికీ, వారికున్న సంతోషమును వారి పేదరికముతో మిళితము చేసినందున ఇబ్బందులలో నున్న క్రైస్తవ సోదరులకు ఇచ్చుట యందు అధికులైరి. వారు ఇవ్వగలిగినంత ఇవ్వడమేకాక మరి ఎక్కువ ఇచ్చిరి (2కొరింథి 8:2,3). "సహజముగా మీరు మన ప్రభువైన యేసుక్రీస్తు కృపను ఎరుగుదురుగదా! ఆయన ధనవంతుడై యుండియు మీరు తన దారిద్ర్యము వలన ధనవంతులు కావలెనని మీ నిమిత్తము దరిద్రుడాయెను" (9వ వచనము). ఇది క్రీస్తు యొక్క వైఖరి ఆయన అనుచరులపై ఇది ముద్రించబడుట ఆస్చర్యమేమియూ కాదు. ఈ ముద్ర కొనసాగుచూనే ఉంది.

**ఆత్మీయ, బాహ్య నేత్రాలు తెరువబడ్డాయి :**

తమిళనాడులోని తిరివన్నమలై జిల్లాలోని అరని గ్రామం దగ్గర నివశించే ఓ పేద కుటుంబంలో జన్మించాడు సెల్వం. తోట పరిశ్రమలో అతని తండ్రి దొరైస్వామి దినసరి కూలీగా పనిచేస్తుండేవాడు. తోలుపరిశ్రమ నుండి వెలువడె వ్యర్థాలు పేరుకుపోయిన మురికివాడలో వీరు నివశించేవారు. ఆ ప్రాంతంలోని పిల్లలు నిరంతరం వివిధ వ్యాధులతో సతమతమయ్యేవారు. సెల్వం కూడా కంటి సంబంధమైన వ్యాధితో బాధపడుతూ క్రమేణా చూపు కోల్పోసాగాడు. స్థానిక నాటు వైద్యుల దగ్గర వైద్యం చేయించినా గుణపడక ఇంకా వ్యాధి ముదరసాగింది. చుట్టుప్రక్కల వాళ్లు వెల్లూరు క్రైస్తవ మిషన్ ఆసుపత్రికి తీసుకెళ్ళమని సలహా ఇచ్చారు. అయితే అందుకయ్యే ఖర్చు భరించేస్థితిలో ఆ కుటుంబం లేదు.

ఆ సమయంలో కొంతమంది గిద్యోనీయులు సెల్వం చదివె స్కూలు దర్శించి నూతన నిబంధనలను పంపిణి చేశారు. చదవడానికి ఇబ్బంది పడుతునే సెల్వం నూతన నిబంధన చదువసాగాడు. యేసుప్రభువు గ్రుడ్డివాడైన బర్తీమయిని స్వస్థపరచిన లేఖన భాగం చదివి (మార్కు 10:46–52) ఆశ్చర్యపోయాడు. యేసు గురించి ఇంకా తెలుసుకోవాలనుకున్నాడు. స్థానిక సంఘానికి వెళ్ళి అక్కడ ఉన్న పాస్టర్‌గారితో ఈ బర్తీమయి కళ్ళు తెరిచిన డా. యేసు గురించి తెలుపమని, తన కళ్ళు కూడా బాగు చేయగలడా? అని అడిగెను. ఆ మాటలకు పాస్టర్‌గారి హృదయం ద్రవించి అతని కొరకు ప్రార్థించెను. అతని ఆత్మీయ, బాహ్య నేత్రాలు తెరువబడాలని ప్రార్థించాడు. యేసు జీవితం, ఆయన సేవ, చేసిన అద్భుతాలు ఆయన మరణ పునరుత్థానముల గురించి వివరించెను.

సెల్వం యేసుద్వారా కలిగె రక్షణ గురించి నమ్మసాగాడు. అంతేకాక అతని కంటిచూపు మెరుగు కాసాగింది. కొద్దిరోజులలోనే అతని దృష్టి మామూలు స్థితికి చేరింది. యేసుక్రీస్తుని సొంత రక్షకునిగా అంగీకరించిన సెల్వం ఆ స్థానిక సంఘంలోనే బాప్తిస్మము తీసుకున్నారు. హైస్కూలు విద్య ముగించి బైబిలు కాలేజికి వెళ్ళి పాస్టరుగా మారిపోయాడు. నాటి సెల్వం నేడు పాస్టర్ డేవిడ్ సొలోమోన్ విక్టర్ విల్లుపురం జిల్లాలోని సంగరాపురంలో స్వతంత్ర క్రైస్తవ సభ సంఘంలో కాపరిగా ఉంటున్నాడు. సెల్వం యేసుని అంగీకరించిన తరువాత అతని కుటుంబం అంతా యేసుని అంగీకరించారు.

అయితే ఇంతటితో ఈ ఘటన ఆగలేదు. గడచిన 20 సంవత్సరాలుగా పాస్టర్ డేవిడ్ సొలోమోన్ విక్టర్ తనకు నూతన నిబంధన ఉచితంగా అందించిన ఆ సంస్థవారి కొరకు ప్రార్థిస్తూనే ఉన్నాడు. వారు విల్లుపురం దర్శించి అనేకులకు బైబిళ్ళు పంచాలని ఆశించాడు. నైవేలిలోని గిద్యోనీయులు సంగరాపురం ప్రాంతంలో బైబిళ్ళు పంచాలని కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనుకోని విధంగా పాస్టర్ డేవిడ్ సొలోమోన్ విక్టర్ గిద్యోనీయులను కలవటం తన సాక్ష్యం చెప్పటం జరిగింది. అంతేకాక సంగరాపురం ప్రాంతంలోని అనేక పాఠశాలల్లో నూతన నిబంధనలు పంచుటకు సహకరించాడు.

**– సహోదరుడు రాజ్‌కుమార్**

## 3వ పేజి తరువాయిభాగం

క్షమాపణ – మనం దేవునికి చెల్లించవలసినవి – బీదలకు, అవసరత కలిగినవారిని ఆదుకోవడం యెషయా 5:8 – నీ ఆహారము ఆకలిగొనిన వానికి పెట్టుటయు, దిక్కుమాలిన వానిని నీ ఇంట చేర్చుకొనుటయు, వస్త్రహీనుడు నీకు కనబడినప్పుడు వానికి వస్త్రమునిచ్చుట నా కిష్టమైన ఉపవాసము.

ముందు నీవు ఇవ్వవలసినది – దేవుని చట్టప్రకారము దేవునికి ఇతరులకు ఇవ్వవలసినవి ఇవ్వాలి. అప్పుడు క్షామకాలమున ఆయన నిన్ను సంతృప్తి పరచును. ఆశీర్వాదములకు అన్ని విషయములలో అర్హుడైన యోబు, యెహోవా దేవుని కండ్లారా చూచిన యోబు, తన పూర్వ స్థితికి రెండింతలు ఆశీర్వాదము పొందాలంటే – ముందు తన స్నేహితులు దేవుని వలన శిక్షించబడకుండా వారి కొరకు – ప్రార్థించుట ద్వారా...

దేవుని సంతోషపరచి తను ఆశీర్వదింపబడ్డాడు.

# ఇంగ్లాండులోని హింసలు

**ఇంగ్లాండులోని హింసలు (క్రీ.శ.1401-1541)** : మూడవ ఎడ్వర్డ్ రాజు పరిపాలించుచున్న కాలములో (క్రీ.శ. 1327-1377) ఇంగ్లాండు సంఘము అవినీతితోను, మూఢభక్తితోను, చెడియుండెను. మనుష్య సిద్ధాంతములు, పూర్తి విగ్రహారాధన మొదలగు కార్యకలాపముల చీకటిలో క్రీస్తు నిజసువార్త అను వెలుగు ఆరిపోయెను. అదే కాలములో లోలార్డులు అనబడు సంఘ సంస్కర్తలైన విక్లిఫ్ అనుచరులు అధికముగ విస్తరించెను. అందుచే మతాచార్యులు విసుగుచెంది, వారిని చంపు అధికారము లేనందున, వారిని రహస్యముగ బాధించుట మొదలుపెట్టిరి.

ఆంగ్ల సింహాసనమును నాల్గవ హెన్రీ బలవంతముగ క్రీ.శ. 1399లో ఆక్రమించిన తరువాత లోలార్డులకు శ్రమలు అధికమయ్యెను. తమ సిద్ధాంతములను మార్చుకొనక, మొండి పట్టుదలతో ఉన్న లోలార్డులను దోషులుగ తీర్పు తీర్చి, మతద్రోహులని వారిని కాల్చి చంపు అధికారము రాజకీయాధికారులకు మంజూరు చేయు నిమిత్తము పార్లమెంటును సమావేశపరచి, ఆ చట్టమును వెంటనే ప్రవేశపెట్టవలసినదిగా మతనాయకులు రాజును ఒత్తిడిచేసిరి. లోలార్డుల వ్యతిరేకత తీవ్రముగా ఉన్నప్పటికీ మతద్రోహులను కాల్చి చంపు చట్టమును క్రీ.శ. 1401లో పార్లమెంటు ఆమోదించి దానిని వెంటనే అమలు పరచెను. వారి మత మూఢనమ్మకముల కొరకు ప్రజలను కాల్చిచంపు శాసనము చేయబడుట ఇంగ్లాండులో అదే ప్రప్రథమం.

ఈ క్రొత్త చట్టమునకు బలియైన మొదటి హతసాక్షి విలియమ్ సంత్రీ - ఇతడు స్మిత్‌ఫీల్డులో కాల్చి చంపబడెను.

వెంటనే కేంటర్ బరి ఆర్చి బిషప్ థామస్ అరుండేల్, అతని బిషప్‌లు సర్ జాన్ ఓల్డ్‌కేజిల్‌కు వ్యతిరేకముగ నిందలు లేవదీసిరి. సర్ జాన్ ఓల్డ్ కేజిల్ పేరు గాంచిన విక్లిఫ్ అనుచరుడు, రాజైన నాల్గవ హెన్రీ వ్యక్తిగత స్నేహితుడు. బిషప్‌ల అనుమతి లేకుండ కొందరిని ఉపదేశించుటకు బోధకులుగా నియమించుచున్నాడను నేరము అతనిపై మోపబడెను. సంఘ ఆరాధనను విగ్రహములను, తీర్థయాత్రలను నిరసించుచు, పోప్‌కు వ్యతిరేకముగ తప్పుడు బోధలను ప్రోత్సహించుచున్నాడను నింద అతనిపై మోపిరి. అతనిమీద దోషారోపణ చేయుటకు ముందు, రాజు సహాయము పొందవలెనని వారికి తెలియును. వారు చెప్పినది రాజు ప్రశాంతముగ విని, సర్ జాన్‌తో గౌరవముగ వ్యవహరింపుడని మంచితనము ద్వారానే సంఘమునకు అతనిని అప్పగింపవలయునని వారికి చెప్పెను. వారి పక్షముగ రాజు కూడ సర్ జాన్‌తో వాదించెను. అతడు సర్ జాన్‌ను మందలించి, తన పరిశుద్ధ సంఘమునకు తిరిగి వెళ్లుమని, విధేయత కలిగిన చిన్న బిడ్డవలె తాను తప్పు చేసినందున శిక్షకు తగినవాడనని ఒప్పుకొనుమని చెప్పెను.

దీనికి స్పందించి, సర్ జాన్ రాజునకు ఈ విధముగా సమాధానమిచ్చెను.

"మిక్కిలి ఘనతవహించిన రాజా, నేను ఎల్లప్పుడు చురుకైనవాడనని, విధేయత చూపించుటకు ఇష్టపడుదునని మీకు తెలియును. నీవు క్రైస్తవ రాజువనియు, ఏర్పాటుచేయబడిన దేవుని సేవకుడవనియు, దుర్మార్గులను శిక్షించి, ధర్మమును కాపాడుటకు కత్తి పట్టినవాడవనియు నాకు తెలియును. నిత్యుడగు దేవుని తరువాత, మీకు నేను విధేయుడను. ప్రభువునందు మీరు ఏమి శాసించినను నెరవేర్చుటకు, నా దగ్గర ఉన్న చరస్థిరాస్తిని మీకు అప్పగించుటకు పూర్వము వలె ఇప్పుడును సిద్ధమే. కాని పోప్, మత నాయకుల విషయమునకు వచ్చిన యెడల, నేను వారి యెదుట హాజరగుటకు, సేవ చేయుటకు నేను వారికి ఇచ్చియుండలేదు. ఎందుచేతననగా, లేఖనముల వలన అతడు క్రీస్తు విరోధి అని, నాశనపుత్రుడని, దేవుని ప్రత్యక్ష విరోధియని నాకు తెలియును".

రాజు ఇది విని, జవాబు చెప్పకుండ ఆ గది విడిచివెళ్ళెను.

సర్ జాన్ విషయము మాట్లాడుటకు ఆర్చిబిషప్ మరల రాజును కలిసెను. సర్ జాన్ వారి ముందు హాజరుకానందున, వారి అధికారమును గర్వముగ ఎదిరించినందున 'పవిత్ర సంఘ శాసనముల' ప్రకారము అతనిని శిక్షించుటకు ఆర్చిబిషప్‌కు అధికారమీయబడెను.

సర్ జాన్ తనను పరిహసించినాడని, తాను చేసిన ప్రతి కార్యమును తిరస్కరించినాడని, అతడు ఇప్పటికీ అదే అభిప్రాయులను కలిగియుండెనని, సంఘాధికారములను, బిషప్ ఘనతను, ద్వేషభావముతో చూచుచున్నాడని తెలియజేయబడినందున, ఆర్చి బిషప్ క్రోధావేశముతో సర్ జాన్‌ను సంఘమునుండి వెలివేసెను.

వెలివేయబడిన తరువాత సర్ జాన్ ఓల్డ్ కేజిల్ తన వ్యక్తిగత విశ్వాసపు ఒప్పుదలను తన స్నేహితుడైన నాల్గవ హెన్రీకి వ్రాసెను. అతడు దానిని సంతోషముతో స్వీకరింపగలడని ఆశించెను. కాని దానికి బదులుగ రాజు దానిని తిరస్కరించి, అతనికి న్యాయమును తీర్చు ఆర్చిబిషప్‌కును, సభలోని బిషప్‌లకు విన్నవించుకొనుమని ఆజ్ఞాపించెను. సర్ జాన్ సభ యెదుట, రాజు యెదుట హాజరై "నా సిద్ధాంతములు, నేను చేసిన కార్యములు దేవుని వాక్యానుసారము కావని మీరు నిరూపించినట్లయిన వాటిని నేను సరిదిద్దుకొని, మీకు వినయముగా లోబడెదన"ని చెప్పెను. సర్ జాన్ చెప్పుట ముగించినప్పుడు రాజు అతనిని రహస్య గదిలోనికి తీసుకొనివెళ్ళి పోప్ నిర్ణయములకు లోబడుమని చెప్పెను. సర్ జాన్ – రాజు సలహాను తిరస్కరింపగా రాజు అతనిని బంధించి 'లండన్ టవర్' లో ఖైదు చేయుమని ఆజ్ఞాపించెను.

సర్ జాన్‌కు గల గొప్ప ప్రజాభిమానము, గౌరవములను బట్టి, ఆర్చిబిషప్ తన తీర్పును నెమ్మదిగ ఏడువారములు కొనసాగించి, చివరకు సర్ జాన్ మతద్రోహియని తీర్పుచెప్పి, అతనిని స్తంభమునకు వ్రేలాడదీసి కాల్చి చంపవలసినదిగా శిక్ష విధించెను.

అనంతరము సర్ జాన్ సభకు తన వాదనను ఈ విధముగా తెలియజేసెను :

"విగ్రహములు విశ్వాససంబంధమైనవి కావు. దేవునికి చెందవలసిన ఆరాధనను మృణ్మయ విగ్రహములకు అర్పించుచూ, దేవునితో మాత్రమే ఉంచవలసిన నిరీక్షణ, నమ్మకము వాటి యెడల కలిగించుచు, దేవునికంటె వాటియెడల ఎక్కువ ప్రేమను చూపించుట వలన అతడు ఎక్కువ పాపము చేయుచున్నాడు. క్రీస్తు నందలి విశ్వాసమును సంఘము అంగీకరించినది కనుక మన ప్రభువైన యేసుక్రీస్తు యొక్క సుగుణములను, త్యాగపూరిత మరణమును మనస్సు లోనికి తెచ్చుటకు ఇతర నీతిమంతుల జీవితములు సూచించుచున్నవి.

ఈ భూమిమీదనున్న ప్రతి వ్యక్తి – సంతోషము నకో లేక దుఃఖముకో యాత్రికుడు. దేవుని పవిత్ర ఆజ్ఞలను ఎరుగక, వాటిని తన జీవితములో పాటింపక, తీర్థ యాత్రలకని ప్రపంచమంతట తిరుగుచు, యాత్ర చేయుచునే చనిపోయిన యెడల అతడు నరకము పాలగును. కాని ఎవరైతే దేవుని పవిత్ర ఆజ్ఞలను యెరిగి, వాటిని పాటించునో, అతడు తన జీవితములో ఎప్పుడును తీర్థయాత్రలకు అనగా ప్రజలు ఇప్పుడు కేంటర్‌బరి, రోము లేక ఏదైన మరియొక స్థలమునకు వెళ్ళుచున్నట్లుగా అతడు వెళ్ళకపోయినను రక్షింపబడును".

ఉరితీయబడు దినమున, చేతులు వెనుకకు కట్టి సర్ జాన్ ఓల్డ్ కేజిల్‌ను 'లండన్ టవర్' నుండి వెలుపలికి తీసుకొనిరాగా, చుట్టూ ఉన్నవారిని చూచి అతడు సంతోషముగ నవ్వెను. ఘోరమైన రాజకీయ ద్రోహియన్నట్లు, అతనిని కొయ్య చక్రముపై పరుండబెట్టి పరి.గైల్స్ మైదానమునకు ఈడ్చిరి. ఉరితీయు స్థలమునకు వచ్చినప్పుడు, కొయ్య చక్రము నుండి అతనిని తొలగించగా సర్ జాన్ మోకరించి తన శత్రువులను క్షమింపుమని దేవుని ప్రార్థించెను. అతడు నిలువబడి, అక్కడ చేరిన ప్రజలను చూచి, లేఖనములలో వ్రాయబడిన దేవుని మాటలను అనుసరించుదని, క్రీస్తుకు విరోధమైన సంభాషణ, జీవితము కలిగిన బోధకుల విషయములో జాగ్రత్తగా ఉండవలెనని హెచ్చరించెను. గొలుసులు అతని నడుముచుట్టూ బిగింపబడి అతడు పైకెత్తబడగా క్రింద నిప్పు వెలిగించిరి. అగ్ని అతనిని కాల్చి వేయుచున్నను, అతడు స్తుతింపలేని

స్థితికి వచ్చువరకు దేవుని స్తుతించుచునే యుండెను. దైవికమైన మంచి మనిషి చనిపోవుచున్నాడని అక్కడ చూచుచున్న జనసమూహము దుఃఖించి బాధపడెను. ఇది క్రీ.శ. 1417వ సంవత్సరములో జరిగినది.

క్రీ.శ. 1473, ఆగష్టులో థామస్ గ్రాంటర్ లండన్ చెరసాలలో వేయబడెను. తాను విక్లిఫ్ ఉపదేశములను నమ్ముచున్నానని బహిరంగముగ ప్రకటించిన నేరమునకు అతనిని 'మొండి మతద్రోహి' అని తీర్పు చెప్పిరి. ఉరితీయు దినమున థామస్‌ను ఉరి అమలు చేయు అధికారి ఇంటికి తీసుకొనివెళ్ళి భోజనము పెట్టించెను. తినుచున్నప్పుడు అక్కడున్న ప్రజలతో అతడీలాగు చెప్పెను : "ఇప్పుడు నేను మంచి భోజనము తినుచున్నాను, నేను మరల భోజనము తినుటకు ముందు నేను చేయవలసిన నూతన పోరాటము ఒకటి ఉన్నది". అతడు తినుట ముగించిన వెంటనే దేవుడు అనుగ్రహించిన అధికమైన కృపకొరకు వందనములు చెల్లించి, అతడు నమ్మిన సిద్ధాంతముల యొక్క సత్య సాక్ష్యమును ప్రకటించవలసియున్నది గనుక వెంటనే తనను ఉరితీయ స్థలమునకు తీసుకొని వెళ్ళుమని కోరెను. ఆ ప్రకారమే, అతనిని 'టవర్-హిల్'కు తీసుకొనివెళ్ళి, ఒక స్థంభమునకు గొలుసులతో కట్టిరి. చివరి శ్వాస విడుచు వరకు సత్యమును ప్రకటించుచు, అతడక్కడ సజీవ దహనమయ్యెను.

లండన్‌కు ఈశాన్యదిశలోనున్న నార్ విచ్‌లో క్రీ.శ. 1499లో బాద్రేమ్ అను పేరుగల భక్తిపరుడొకడుండెను. విక్లిఫ్ సిద్ధాంతములను నమ్ముట నేరమని మతాధికారులు అతనిని నార్‌విచ్ బిషప్ ముందుకు తీసుకొనివచ్చిరి. 'మీరు చెప్పుచున్నట్లు నేను విక్లిఫ్ సిద్ధాంతములను నమ్ముచున్నాన'ని బాద్రేమ్ అంగీకరించెను. అతనిని 'మొండి మతద్రోహి' యని నిందించి, అతనిని చంపుమని బిషప్ ఆజ్ఞాపించెను. అతడు గొప్ప విశ్వాసముతో తన సజీవ దహనమనుభవించెను.

క్రీ.శ. 1506లో విలియమ్ టిల్‌స్రె అను భక్తిపరుడు అమెర్‌షామ్‌లో సజీవ దహనము చేయబడెను. అతనికి జోన్ క్లార్కె అను వివాహితయైన కుమార్తె కలదు. అతని హంతకులు జోన్ క్లార్కెను ఆమె తండ్రియైన విలియమ్ అగ్నిలో కాలుచుండగా చూడుమని బలవంతము చేసిరి. అదే సంవత్సరము తూర్పు ఇంగ్లాండులోని లింకన్ బిషప్ ఫాదర్ రాబర్ట్స్‌ను లోలార్డులకు చెందినవాడను అభియోగముపై బకింగ్‌హామ్‌లో సజీవ దహనము చేసిరి.

థామస్ నోరిస్ సామాన్య మానవుడు. అతడు పేదవాడు, ఇతరులకు హానిచేయనివాడు. క్రీ.శ. 1507లో అతడు తన సంఘ పాస్టరును మత సంబంధమైన కొన్ని ప్రశ్నలడిగెను. వారి సంభాషణ మధ్యలో థామస్ అడిగిన ప్రశ్నలను బట్టి అతడు లోలార్డు అయి ఉండునని పాస్టర్ నిశ్చయించుకొని బిషప్‌కు ఫిర్యాదు చేయగా, బిషప్ థామస్‌ను బంధించి దోషియని తీర్పు చెప్పి, సజీవ దహనము చేసెను.

దక్షిణ ఇంగ్లాండులో లారెన్స్ గాలెను క్రీ.శ. 1508లో సాలిస్‌బరి యొద్ద రెండు సంవత్సరములు జైలులో ఉంచి, తరువాత సజీవ దహనము చేసిరి. పాస్టరు ప్రార్థన చేసిన తర్వాత ఆరాధనలోని రొట్టె, ద్రాక్షారసము నిజమైన క్రీస్తు శరీరము, రక్తముగ మార్పు చెందునని అతడు అంగీకరింపలేదు. ఒక రోజున అతడు తన ఇంటిలో లోలార్డులకు ఆశ్రయము కల్పించినాడను ఫిర్యాదు రాగా, బిషప్ లారెన్స్‌ను నిర్భంధించి, మతద్రోహియని నిందించి, సజీవ దహనము గావించెను.

అదే సంవత్సరము చిప్పెన్ సడ్‌బర్న్‌లో ఒక దైవ భక్తిగల స్త్రీ, మతద్రోహి అని తీర్చబడి, డా.విటెన్‌హామ్ అను అధ్యక్షుని ఆజ్ఞవలన సజీవ దహనమైనది. ఆమె సజీవదహనమగుచుండగా ఒక ఎద్దు కసాయివాని నుండి విడిపించుకొని, డా.విటెన్ హామ్ శరీరమంతటిని కొమ్ములతో చీల్చి, అతని ప్రేగులను కొమ్ములమీద వేసుకొని అక్కడ కూడియున్న జనసమూహము చుట్టూ కొంతసేపు తిరిగినది కాని అది మరెవరికిని హాని చేయలేదు.

**(సశేషం)**

సాక్ష్యము

# మరనాత

**– జ్యోతి, బాలకృష్ణ**

మాది హిందూ కుటుంబము. మా తాతగారు, మా నాన్నగారు అందరూ హిందువులే. మా నాన్నగారు మార్కాపురం కనకారావు, శ్యామల మా తల్లిగారు. మేము ముగ్గురం సంతానం. మొదట అబ్బాయి రామకృష్ణ, తర్వాత ఇద్దరు అమ్మాయిలు రాజ్యలక్ష్మి, జ్యోతి. ఈ జ్యోతి అనబడే నేను ప్రభువును ఎలా తెలుసుకున్నాను, ఎలా ప్రభువులోనికి మా కుటుంబం మారినది అనేది నా సాక్ష్యం. నేను పుట్టింది. 1981 డిశెంబరు 14. మాది విజయవాడ. నేను పుట్టినప్పుడు మా నాన్నగారు మళ్ళీ అమ్మాయి పుట్టిందా? అన్నారట. అప్పుడు మా పెద్ద మేనత్త రాజకుమారిగారు – నీకు వద్దకపోతే నేను పెంచుకుంటాను అన్నారట. ఆమెకు పిల్లలు లేరు. నేను పుట్టకముందు ఆవిడకు జబ్బుచేసి 5 సంవత్సరాలు గుంటూరు హాస్పిటల్‌లో ఉన్నారట. అపుడు మొదటిసారిగా ఆమెకు ప్రభువు కనిపించి ఆమెను స్వస్థపరిచారు. ఆ తర్వాత నుండి ఆమె ప్రభువులోనికి మారారు. ఆ ప్రకారమే ఆమె నాకు బైబిల్‌లో చూసి జ్యోతిర్మయి అని పేరు పెట్టింది. ఆ తర్వాత మా నాన్నగారు ఈ బిడ్డను నీకు ఇవ్వం అన్నారట. మా నాన్నగారికి మేము ముగ్గురం అంటే ప్రాణం. చాలా బాగా చూసుకుంటారు. మా ముగ్గురికీ యేసుప్రభువు గురించి ఎలా తెలుసంటే మా అమ్మగారి వల్ల. ఆమె ఇంటిప్రక్కన యేసుప్రభువును తెలుసుకున్నవారు ఉండేవారట. ఆ ఆంటీ చెప్పేవారట. యేసయ్య గొప్పదేవుడు అని రోజూ అమ్మ వెళ్ళి ఆమె చెప్పేది వినేవారంట. అమ్మమ్మ ఇదంతా ఇష్టం లేక కొట్టేవారంట. కానీ అమ్మ పట్టువదలకుండా రోజూ వెళ్ళి యేసయ్య గురించి వినేవారంట. అలాగే అమ్మమ్మ కూడా మారి ఇప్పుడు బైబిల్ మిషన్‌లో సేవ చేస్తుంది. మోషేగారికి ఆయన తల్లి ఎలా తండ్రి గురించి చెప్పి పెంచిందో అలాగే మా అమ్మగారు మమ్మల్ని పెంచారు. ఆ ప్రభావమే అమ్మ క్రీస్తులోనికి నడిచింది, మమ్మల్ని నడిపిస్తుంది. ఇంకా అనేకమంది ఆత్మలను రక్షిస్తూ దేవునికి సేవచేస్తున్నారు. ఆమెకు షుగర్ ఎక్కువయి రెండు కళ్ళూ పోయాయి. కాని 24 గంటలు ఆమె దేవుని సన్నిధిలో ఉంటూ దేవునితో మాట్లాడుతూ అనేకమందికి సువార్త చెప్తుంది. అమ్మకు పెళ్ళయిన తర్వాత, మేము పుట్టిన తర్వాత ప్రార్ధన చేసుకుంటుంటే నాన్నగారు తిట్టేవారు. ఆయనకు తెలియకుండా తెల్లవారుజామున లేచి 3 గంటలకు ప్రార్ధన చేసేవారు. అలా మేము ముగ్గురము ప్రభువు గురించి తెలుసుకొనేవారము. నాన్నగారు పూజ చేయమనేవారు. ప్రసాదం పెట్టేవారు. కానీ మేము తినేవారం కాదు. మనసు లోపల యేసయ్య అనుకునేవాళ్ళం. అలా అమ్మ యేసుప్రభువు మన గురించి, మన పాపముల నిమిత్తం ఎలా శిలువ వేయబడ్డారో ప్రతి విషయం ఇప్పటికీ వివరించి చెప్పేవారు, చెప్తారు. మా చదువులు అయిపోయిన తరువాత అక్కకి ముందు పెళ్ళి చేశారు. ఆమెకు కుడికాలు పోలియో. ఎవరు పెళ్ళిచేసుకుంటారు? అని బాధపడేవాళ్ళం. కానీ బావగారు మంచి మనస్సుతో అక్కను చేసుకున్నారు. వారికి ఒక బాబు – నితిన్‌కిషన్. 14 సంవత్సరాలు. వారు 2013 ఫిబ్రవరిలో ప్రభువులోనికి వచ్చారు. అన్నయ్యకు పెళ్ళి అయింది. వదిన పద్మజ. వదిన తరపున అందరూ బాగా పూజలు చేస్తారు. వదిన కూడా! కానీ మా ఇంటికి వచ్చిన తర్వాత ఆమె కూడా ప్రభువు గురించి తెలుసుకొని పూజలు మానివేశారు. కానీ ఇంకా రక్షణ పొందలేదు. వారికి ఇద్దరు కవలపిల్లలు. రమ్యశ్రీ, తేజశ్రీ. వీరికి 8 సంవత్సరాలు. కానీ మా కుటుంబంలో నాన్నగారు ఒక్కరే ఇప్పటివరకు ప్రభువును అంగీకరించటం లేదు. నాన్నగారు ఆయన పూజతో పాటు ప్రభువును ప్రార్ధిస్తారు. ఏమైనా కష్టమొస్తే అమ్మను ప్రార్ధన చేయమంటారు. ఇంతవరకైనా మారారని మేము సంతోషిస్తాము. ఇప్పుడైతే చర్చికి వెళుతున్నా అడ్డు చెప్పరు. అమ్మ 2012 సెప్టెంబరు 2న రక్షణ పొందారు. మాది గుంటూరు బైబిల్ మిషన్. మా పాస్టర్‌గారు ప్రభుదాసు అయ్యగారు. ఆయన ప్రార్ధన చేస్తే స్వస్థత, నెరవేర్పు వస్తాయి.

నాకు 2003 మే 23న పెళ్ళి జరిగింది. నా భర్త పేరు బాలకృష్ణ. నేను పెళ్ళికి ముందే నా భర్తకి, మా

అత్తగారికి చెప్పాను. నాకు ప్రభువు అంటే ఇష్టం, నేను ప్రార్థన చేసుకుంటాను, నాకు పూజలు చేయటం రాదు అని. అందుకు వారు ఏమీ అభ్యంతరం పెట్టలేదు. నీ ఇష్టం మాకు ప్రభువంటే ఇష్టం అన్నారు. నా భర్త ఎంత మంచివారంటే – ఆయన గురించి నేను ఈ మాటలు వ్రాయటానికి గర్వపడుతున్నాను. ఎంతో ఇష్టంగా రాస్తున్నాను. ఆయన ఎంతో ప్రేమగా, సహనంగా ఉంటారు. నా పట్ల, నా ఆరోగ్యం పట్ల, పిల్లల పట్ల, ఆయన మా పెళ్ళి అయిన క్రొత్తలో చాలా పూజలు చేసేవారు. ప్రొద్దుటే లేచి పూజ చేస్తుంటే నవ్వేదాన్ని. ఏమి అనేవారు కాదు. పెళ్ళయినపుడు మేము నాశిక్‌లో ఉండేవాళ్ళం. ఆయనకు హిందుస్తాన్ ఎయిరోనాటికల్స్‌లో ఉద్యోగం. నాకు పెళ్ళయిన ఆరు నెలలకు అంటే నాకు 23 సంవత్సరాలు అపుడు షుగర్ ఉందని తెలిసింది. మేము నా ఆరోగ్య విషయంలో బాధపడే వాళ్ళం. ఇంత చిన్న వయసులో ఏంటి అనుకునేవాళ్ళం. తర్వాత 2004లో మా వారికి ఎ.పి.పి.యస్.సి.లో ఇరిగేషన్ డిపార్ట్‌మెంటులో అసిస్టెంట్ ఇంజనీరుగా ఉద్యోగం వచ్చింది. మేము ఆంధ్రా వచ్చేశాము. గద్వాల్‌లో పోస్టింగ్. తర్వాత నాకు పెళ్ళయి రెండు సంవత్సరాలు అయినా పిల్లలు పుట్టడం లేదు. అందరూ అడుగుతున్నారు. ఏదో చెబుతున్నాము. మా అమ్మ వాళ్ళకు తెలుసు నాకు షుగర్ ఉందని. మా అత్తింటి వారికి ఈ రోజు వరకు తెలియదు. మా వారు చెప్పలేదు. చెప్పరు కూడా. 2005లో మా అన్నయ్యకు పెళ్ళయింది. నెలరోజులకే వదినకి ప్రెగ్నెన్సీ అని తెలిసింది. నాకు షుగర్ ఎక్కువయి అమ్మకు ఫోన్ చేసి రమ్మంటే మా కోడల్ని చూసుకోవాలి రాను అన్నారు. ఆ మాటకు నా భర్త చాలా బాధపడ్డారు. నాకు ప్రెగ్నెన్సీ రావటం లేదని తనలో బాధపడేవారు. కానీ నన్ను ఏమీ అనేవారు కాదు. నేను అనేదాన్ని నేను నమ్ముకున్న దేవుడు నన్ను అన్యాయం చేయడు. ఒక పండులాంటి బిడ్డ పుడతాడు అని. మా వదినకు 2006 జూన్ 11న శ్రీమంతం అయిన నెలకే నేను ప్రెగ్నెంట్ అని తెలిసింది. చెప్పలేని ఆనందం. తండ్రికి తెలుసు – తన బిడ్డలకు ఎప్పుడు ఏది ఇవ్వాలో. మా వదిన శ్రీమంతంలో నాకు చాలా చిన్నతనం అనిపించి అంతకుముందు శుక్రవారం నేను సన్నిధి చేసుకుని బాగా ఏడ్చి పడుకున్నాను. ప్రభువు మా నాన్నగారి రూపంలో వచ్చి ఒక పెద్ద తోటలోకి తీసుకెళ్ళారు. ముందు మల్లెతోట ఉంది. దానిని అన్నీ పాడైన పువ్వులే ఉన్నాయి. అయ్యో చూడు నాన్నగారు పూలు ఎలా పాడైనాయో అన్నాను. ఇంకా ముందుకు తీసుకెళ్ళారు. దానిమ్మతోట ఉంది. అంతా పువ్వుతో ఉంది కాని ఒక్క కాయలేదు. నేను అన్నాను అయ్యో మల్లెతోట అలా ఉంది, దానిమ్మతోట ఇలా ఉంది అని. ఇంకా ముందుకు తీసుకెళ్ళారు. పెద్ద జామతోట కాయలు. ఆ కాయలన్ని తెల్లగా పసుపుగా పండిపోయినవి. అపుడు ప్రభువు అన్నారు. ఈ తోట మొత్తం నీదే, తీసుకో అన్నారు. ఆ కల వచ్చిన నెలకి నేను ప్రెగ్నెంట్ అని తెలిసింది. తండ్రికి తెలును నేను పిల్లలకోసం ఆరాటపడ్డాను. కానీ షుగర్ వల్ల అలా పుట్టినవారేమో మల్లెతోటలాగా. దేవుడెంత గొప్పవాడో చూశారా? ఇది నా పిల్లల గురించిన అద్భుతమైన కల. మా వారితో అనేదాన్ని పండులాంటి పిల్లాడు పుడతాడు అని. అలాగే నిజంగా 2007 ఫిబ్రవరి 27న మా బాబు (జ్ఞానేష్ ప్రేమ్) పండులాగా తెల్లగా పుట్టాడు. అందరూ ఇంగ్లీష్ బాయ్ అనేవారు. వాడికి పుట్టినపుడు ఆరు నెలలకి షుగర్ టెస్ట్ చేశారు. అంతా నార్మల్. దేవునికి కృతజ్ఞతా స్తోత్రములు. దేవుని ప్రేమతో పుట్టాడని ప్రేమ్ అని పెట్టాము. అప్పటికి నేను దేవుని మీద అలిగాను. నాకు మొదట ఆడపిల్లను ఇవ్వలేదని. అయితే మా బాబుకు పదినెలలు తిరుగకుండానే నేను మళ్ళీ ప్రెగ్నెంట్. నాకు వద్దు. డాక్టర్ వద్దంది. హైబీ.పి, షుగర్‌లో ఒక్కరు చాలన్నారు. నాకు వద్దు అని మొండిపట్టు పట్టాను. అందరూ మావారు, మా అమ్మ బ్రతిమాలారు. నేను ఒప్పుకోను అన్నాను. మా వారు, అమ్మ కలసి పాస్టరు గారితో చెప్పించారు. నేను నోరు జారి ఆయన వచ్చి చేస్తారా నా పిల్లలకి అన్నాను. అంతే దైవజనుడ్ని అంటే దేవుడు ఆగ్రహానికి గురి అవుతాము. రెండు నెలలు టైఫాయిడ్, బ్లీడింగ్. లోపల బేబి మాత్రం బాగానే ఉంది. కళ్ళకు బాగా ఇన్ఫెక్షన్ వచ్చింది. అపుడు ప్రభువా నన్ను క్షమించు అని పాస్టర్‌గారికి ఫోన్ చేసి క్షమించమని అడిగాను. ఆయన ప్రార్థన చేశారు. పాప పుట్టింది.

**(సశేషం)**

# చిత్తడి నేలలో చిక్కిన ఉపకారవేతనములు

ఎప్పుడు ఆంధ్రప్రదేశ్ సాంఘిక మైనారిటి ఫైనాన్సు కార్పొరేషన్‌లో ఆర్థిక అవినీతి కుంభకోణం బయటపడుతుందో స్కాలర్‌షిప్ తీసుకుంటున్న విద్యార్థుల భవిష్యత్తు పిచ్చిపట్టినట్లవుతుంది.

స్కాలర్‌షిప్‌లు పొందే విద్యార్థులకు పోయిన సంవత్సరము ఇవ్వవలసినవి నేటివరకు విడుదల కాలేదు. ఈ బడ్జెట్ విడుదలలో ఇంత జాప్యమునకు కారణం ఖచ్చితంగా అది అని చెప్పలేము.

మైనారిటి వెల్‌ఫేర్ డిపార్టుమెంటుకు సోషల్ వెల్‌ఫేర్ డాపార్టుమెంటుకి సమన్వయము లేనందున మైనారిటి విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుచున్నారు.

గడచిన సంవత్సరం ఈ శాఖలలో అవినీతి కుంభకోణం విషయంలో అవగాహన కుదరక, గవర్నమెంటు వారు స్కాలర్‌షిప్‌లు పంచే పనిని సాంఘిక సంక్షేమ శాఖకు అప్పచెప్పారు. అయినప్పటికి వెనుకజాతి విద్యార్థులకు ఇదేమి సహాయపడలేదు. పిల్లలు ఎ.పి.స్.యం.యఫ్.సి. వారికి పెట్టుకున్నారు. దానిని మంజూరు చేయవలసిన వారు సోషల్ వెల్‌ఫేర్ డిపార్టుమెంటువారే! 1.48 లక్షలు స్కాలర్ షిప్స్ మంజూరు కాగా అప్లికేషన్సు మాత్రం 15.14 లక్షలు బి.సి.సి. 3.40 లక్షలు

310 కోట్ల రూపాయలు మైనారిటి పోస్టు మెట్రిక్ స్కాలర్‌షిప్ 2013-14కి మంజూరు కాగా ఇప్పటివరకు డిపార్టుమెంటువారు మంజూరు చేసినది 50.45కోట్లు మాత్రమే.

విద్యార్థి ట్యూషను ఫీజు రీఇమ్‌బర్సుమెంటు కొరకు 320 కోట్లలో 216.10 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. అసలు కొద్ది అప్లికేషన్సు రావటమే ఓ తలనొప్పి అయింది. మనం బట్టలను వాడుకొనక పోతే అవి మురిగిపోతాయి. మైనారిటీలను ఓ పెద్ద కార్యక్రమములో ఉత్తేజపరచాలి అని మైనారిటి డాపార్టుమెంటు ప్రత్యేక కార్యదర్శి సయ్యద్ ఒమర్ జలీల్‌గారు సెలవిచ్చారు.

21-12-2013 నాటి హిందూ పేపరు వారి సౌజన్యముతో ఇది ప్రచురించినది. ఎందుకంటే ఆ సాయంకాలము గవర్నమెంటు ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఆహ్వానము మేరకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్సులోని జూబిలి హాల్‌నందు గౌరవ ముఖ్యమంత్రులు శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డిగారు ఆంధ్రప్రదేశ్ క్రాస్తవ మైనారిటీస్ ఫైనాన్సు కార్పొరేషన్ వారి ద్వారా ఎన్నిక చేయబడిన అవార్డు గ్రహీతల ఏర్పాటుచేసిన " బిగ్‌టీ" కార్యక్రమములో

ఇలా ఇప్పటి సాంఘిక, సంక్షేమ కార్యక్రమములకు పూర్వ సమన్వయము కంటె రెట్టింపు సహాయము మంజూరు చేశాము. అది సరిపోకపోతే సరిపోయేటంత మంజూరు చేస్తాము. కనుక ఇచ్చిన బడ్జెట్ వృథా కాకుండా ఖర్చు చెయ్యమని కోరారు.

సహాయం సమృద్ధిగా ఉన్నది. కాని వివిధ డిపార్టుమెంటుల పరిపాలకుల అసమర్థత సమస్వయ లోపం, మైనారిటీల సంక్షేమం ఓర్చలేని పరిపాలకులు అందుకు మూల్యం చెల్లించగలరు.

**యేసు – చిన్నపిల్లలను ఆటంకపరచ వారిని నా యొద్దకు రానియ్యుడి ; పరలోకరాజ్యము ఈలాటివారిదని చెప్పెను.....**




**యూక్లీ సోసైటి** **(The UCLI Society)** (ది అన్‌డినామినేషనల్ చర్చ్ ఆఫ్ ద లార్డ్ ఇన్‌కారోరేట్ సొసైటి) ఆధ్వర్యంలో నడుపబడుచున్న **+'ve** హోమ్‌నందు – పోషింపబడుచున్న సుమారు 30మంది పిల్లలు ఎయిడ్స్ వ్యాధితో జన్మించినవారే. ఈ మరణకరమైనవ్యాధి ప్రభువు చిత్తమైతే వారిని విడిచేలోపల లేక వారు ఈ లోకం విడిచేలోపల వీరందరు క్రీస్తును ఎరిగినవారుగా నిబ్బరజీవితం జీవించేలా వారిని ఆదరించే ఉద్ధేశ్యంతో దీనిని నడిపిస్తున్నాము. వీరిలో ఒకరిని దత్తత తీసుకొనండి. వీరికి నెల ఖర్చు 750/-. ఒక కుటుంబము ఒక బిడ్డను స్వీకరించి వారిని పోషించండి. వీరందరి తల్లిదండ్రులు ఎయిడ్స్ వ్యాధితో మరణించినవారే. ఎవరైతే పోషకులుగా ఉందురో వారికి మాత్రమే పోషింపబడే బిడ్డ ఫోటో , వారి వివరాలు ఇవ్వబడును.

**మరిన్ని వివరాలకు సంప్రదించండి.........**

**రెవ. నతానియేల్ ఆర్.కొడవటికంటి**,
ఫౌండర్ ప్రెసిడెంట్– ది యూక్లీ సొసైటి,
కృపాదానం వీధి, క్లౌపేట, ఒంగోలు.

ఇ మెయిల్ : **UCLISOCIETY@GMAIL.COM** **CELL : 99088 22 365**

మీ సహాయం పంపవలసిన అకౌంట్ **Nathaniel R. Kodavatikanti, SBI A/C # 31711119930, District Collector's Office , Prakasam Bhavan Branch, Ongole**
**IFSC CODE : SBIN0010310** **BRANCH CODE : 10310**

**21వ పేజి తరువాయి భాగం**

పరిపూర్ణా నంద స్వామి సీఎంను కోరారు. ఈ మేరకు ఆయన మంగళవారం సచివాలయంలో సీఎం ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇటీవల తిరుమలలో పాటు హిందూ పుణ్యక్షేత్రాల్లో విపరీతంగా అన్యమత ప్రచారం చేస్తున్నారని, దాన్ని వెంటనే అరికట్టకపోతే సమాజంలో ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉందన్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకొచ్చారు. ఏ మతానికి సంబంధించిన ఆలయాల్లో అదే మతానికి చెందిన వారినే సిబ్బందిగా, అధికారులుగా నియమించాలని కోరారు. అన్యమత ప్రచారాన్ని అడ్డుకోవడానికి ప్రభుత్వం, దేవాదాయ, ధర్మాదాయ శాఖలవారు చర్యలు చేపట్టాలన్నారు. మత సంస్కృతిపై ప్రణాళికాబద్ధంగా రోజూ దాడులు జరుగుతున్నాయన్నారు. అన్యమత ప్రచారానికి సంబంధించి గతంలో ప్రభుత్వం జారీచేసిన జీవో సక్రమంగా అమలు కావడం లేదన్నారు. దీనిపై ప్రభుత్వం సరిగా స్పందించని పక్షంలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. హిందూ రక్షావేదిక అధ్యక్షుడు ఎన్.వి.ఎస్.ఎస్. ప్రభాకర్ కూడా పరిపూర్ణానంద స్వామితో పాటు సీఎంను కలిశారు. (8-8-2012 ఈనాడు)

**తిరుమల పవిత్రతను కాపాడాలి - పరిపూర్ణానంద స్వామి డిమాండ్ :** తిరుపతి, న్యూస్‌టుడే - తిరుమల పవిత్రతను కాపాడేందుకు తితిదే చర్యలు తీసుకోవాలని శ్రీపీఠం పీఠాధిపతి శ్రీ పరిపూర్ణానంద స్వామి డిమాండ్ చేశారు. తిరుమలలో అన్యమత ప్రచారం జరుగుతుంటే ప్రభుత్వం ఏం చేస్తోందని ప్రశ్నించారు. తిరుమల తిరుపతి సంరక్షణ సమితి ఆధ్వర్యంలో శనివారం స్థానిక తితిదే పరిపాలన భవనం ఎదుట నిర్వహించిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిపూర్ణానంద స్వామి మాట్లాడుతూ వాటికన్‌సిటీ, మక్కా తరహాలో తిరుపతిని హిందూ ప్రాంతంగా ప్రభుత్వం తీర్చిదిద్దాలని, అందుకు తితిదే కృషి చేయాలని డిమాండ్ చేశారు. తిరుమల కొండకు 30కిలోమీటర్ల పరిధిలో అన్యమత ప్రచారం జరుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. (19-8-2012 ఈనాడు)

# కొడవటికంటి రచనలు

| | | |
|---|---|---|
| 1. | మడిమెను పట్టుకొనినవాడు | - 40రూ. |
| 2. | జవ్వత్సనేహు | - 45రూ. |
| 3. | ఆసెనతు | - 65రూ. |
| 4. | అపోస్తలుడు | - 60రూ. |
| 5. | బర్నబా | - 30రూ. |
| 6. | తిమోతి | - 40రూ. |
| 7. | నా చిత్తానుసారుడు | - 110రూ. |
| 8. | గుంట నుండి మింటికి | - 50రూ. |
| 9. | విశ్వాసంలో ఓ మెట్టు | - 60రూ. |
| 10. | విశ్వాసంలో మరో మెట్టు | - 65రూ. |
| 11. | తోటలో పనివాడు | - 20రూ. |
| 12. | గోత్రకర్త | - 50రూ. |
| 13. | నా కుటుంబము | - 25రూ. |
| 14. | నా దూత | - 50రూ. |
| 15. | నా కుమారి | - 60రూ. |
| 16. | నా స్నేహితుడు | - 50రూ. |
| 17. | అంత్యదినములలోని యదార్థ ప్రవక్త | - 50రూ. |
| 18. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -1 | - 65రూ. |
| 19. | హన్నాకృప సజీవసాక్ష్యాలు -2 | - 65రూ. |
| 20. | ప్రయాణంలో ఓ మజిలి | - 65రూ. |
| 21. | నాజరు (సమ్సోను జీవిత చరిత్ర) | - 65రూ. |
| 22. | సువార్తలలోని యేసుకథ | - 75రూ. |
| 23. | యేసుకథ రెండవ భాగం | - 75రూ. |
| 24. | యేసుకథ మూడవ భాగం | - 75రూ. |
| 25. | జీవనమంతయు | - 40రూ. |
| 26. | టాల్‌స్టాయ్ కథలు 1 భాగము | - 65రూ. |
| 27. | టాల్‌స్టాయ్ కథలు 2వ భాగము | - 65రూ. |
| 28. | ఓ చినుకునవుతా... | - 30రూ. |
| 29. | పరలోకము - నరకము | |
| 30. | విశ్వాసము విజయము | |

మద్రాసు బయలుదేరినప్పుడు వందరూపాయలు మాత్రమే దగ్గర ఉండినవి. మద్రాసు ప్రయాణం, మహాబలిపురం, చచ్చిన కాలేజి, బ్రతికిన కాలేజి, బీచ్, తర్వాత ఓ దివ్యమైన ఇంటిలో మూడు రోజులు సిటీ బస్ చార్జీలు అన్ని సమృద్ధి అయిపోయిన తర్వాత ఇంటికి వచ్చినపుడు చిల్లర డబ్బులు పదిహేను రూపాయలు మిగిలి ఉన్నాయి.

1965లో నాయనకు అమెరికా రావలసినదిగా ఆహ్వానము వచ్చింది. పాస్‌పోర్టుకు సంబంధించిన హామీలు వీసాకి సంబంధించిన హామీలు ఆనాటి చట్టాల ప్రకారముగా సుబ్బారెడ్డి నాయన అల్లూరు గ్రామము నుండి వచ్చి అన్ని నెరవేర్చారు.

నాయన అమెరికా వెళ్ళినపుడు ఒంగోలులోని స్థానిక సంఘమును కాయుటకు నేను క్రొత్తపట్నం అనాథ పిల్లలతో సహా ఒంగోలు వచ్చి మా ఇంటిలోనే కాపురం పెట్టాను.

మనం జీవించే జీవితము మనం కోరుకొనిన జీవితము– మనలను దేవునిలో నడిపించటమో, దేవునికి దూరము చెయ్యటమో చేస్తుంది. ఇంతకుముందు క్రొత్తపట్నంలో ఉన్నప్పుడు గాలిపీల్చుకోవాలన్నా దేవునిమీద ఆధారపడియున్నట్లుగా అనిపించేది. జీవిత గమనములో మనకు మనం నడిచేదారి ముందుకు రెండుగా చీలిపోయినప్పుడు మనం ఏ మార్గం ఎన్నుకొని నడవాలో అర్థం కానప్పుడు, సరైన సూచన చెప్పేవాళ్ళు ఎవరూ అందుబాటులో లేనప్పుడు, మనం ముందుకు సాగటం అవివేకం, అపాయం కూడా! సమయం ఎంత వృధా అయినా మనం ఒక్క అడుగు కూడా ముందుకు వెయ్యకూడదు. ఒక్క అడుగు ముందుకు వేసి పొరపాటు చేశామని పది అడుగులు వెనక్కి వెయ్యటం ఎందుకు?

ఇప్పుడు మా నాయన అమెరికా వెళ్తున్నాడని ఒక సంవత్సరము విశ్వాస జీవితమును అతి జయకరంగా జీవించి ప్రభువు శక్తిని అనుభవించి – విశ్వాస ప్రయోగము లేకుండా జీవించటానికి ఒంగోలు వెళ్ళాలా?

చిన్నతనము నుండి విశ్వాస జీవితములో పరాకాష్ట అయిన అనాథశరణాలయమును నడిపించాలని కనిన కలలు – కార్యరూపము దాల్చి నాలుగు అడుగులు ముందుకు వేసి – నేను నడుస్తున్న దారి సరైనదని ప్రభువు స్వయంగా నిరూపించిన సంఘటనల సమాహారమును వదిలి అశాశ్వతమైన చంచలమైన మానవ జీవితములో మానవ జ్ఞానముతో సమస్యలను భవబంధాలతో ముడివేస్తే ఆ ముడి గట్టిపడితే విప్పుదీయటం ఎంత కష్టం?

ఎంతో ఆలోచించాను. ఒంగోలు వెళ్ళటమా? మానటమా? కొన్ని రోజుల క్రితం శరణాలయమును వదిలి కరెంటులేని, ప్రయాణ సాధనములు, రోడ్లు నాగరిక ప్రపంచము కాని క్రొత్తపట్నం దేవునితోటలోని శరణాలయమును వదిలి మహాపట్టణమైన చెన్నపట్నం – అదే మద్రాసు – అదే నేటి చెన్నైలో సుఖభోగములు ఇంకా శరీరాలలో మనసు మీద ప్రభావం చూపుతున్నప్పుడే విశ్వాసి జీవితమా? క్రైస్తవ మతజీవితమా? అనే సంశయంలో అటు ఇటు కొట్టబడి చివరికి శరణాలయమును ఒంగోలుకు తరలించటానికే తాత్కాలికముగా అంటే అమెరికా నుండి ఒంగోలుకు మూడు నెలల తర్వాత నాయన వచ్చిన తర్వాత మరలా క్రొత్తపట్నం రావచ్చుననే భావన.

విశ్వాస పూరితమైనదైనా శరీరక సంబంధమైనదైనా– కష్టమైన పని అయినా భావన అయినా మనం కొనసాగించటానికి పూర్తిగా ఇష్టపడము. పైకి మాటలాడినా హృదయం ఎంత నిజాయితీ కనపరుస్తున్నా లోకసంబంధమైన శరీరాశ నేత్రాశ జీవపుడంభము ఎప్పుడు జయిస్తూనే ఉంటుంది.

ఒంగోలులో జీవితం జీవించాలంటే విశ్వాసం అవసరంలేదు.

సమూయేలుగ్రంథము 2:12–17లో ఎవడైన

బలిపశువును వధించిన మీదట మాంసము ఉడుకుచుండగా యాజకుని పనివారు మూడు ముళ్ళు గల కొంకిని తీసుకొనివచ్చి కుండలో అది గుచ్చినపుడు ఆ కొంకి చేత బయటకు వచ్చినదంతయు యాజకుడు తన కొరకు తీసుకొనవచ్చును. అది దేవుడు తన దాసులకు ఏర్పాటు చేసి ఏ రకం మాంసము ఎంత మాంసము దాసుల కుటుంబము తినవలెనో ఏది ఆరోగ్యమయినదో అది ఇస్తాడు. అయితే దేవుని ఎరుగని ఏలీ కుమారులు మిక్కిలి దుర్మార్గులు. ఏలీ కుమారుల పనివారు వచ్చి యాజకునికి వండుటకు మాంసమిమ్ము, ఉడకబెట్టిన మాంసము వద్దు, పచ్చిమాంసమే కావలెనని అనేవారు. ఈ క్షణమందే కొవ్వును దహింతురు. తరువాత నీ మనసు వచ్చినంత మట్టుకు తీసుకొనవచ్చునని వారితో చెప్పితే అలాగ వద్దు, ఇప్పుడు ఇయ్యవలెను. లేనియెడల బలవంతము చేత తీసుకొందుమని అనేవారు. అందువలన జనులు యెహోవాకు నైవేద్యము చేయుటయందు అసహ్య పడుటకు ఏలీ కుమారులు కారణమైయ్యారు.

అక్కడ దేవుని తోటలో శరణాలయములోని పిల్లలు, నా కుటుంబము ఒకేసారి ఒకే భోజనము తీసుకొనేవారు. ఒంగోలులో వేరు శరణాలయము లేదు. సొంత కుటుంబము అనే ఆంక్షలు. అందరు మనుష్యులే. శరణాలయములోని వారందరు కుటుంబములోని వారు వేరు కదా!

నాటికి నేటికి యేసును వెంబడించలేపోవటానికి కారణం సేవకుడు తనను తనకు కుటుంబాన్ని ఉపేక్షించుకొనలేక పోవటం. అలా తర్ఫీతు పొందటానికి కూడా ఇష్టపడకపోవటం.

మన హృదయాన్ని బట్టి మన నడక – మన నడవడికను బట్టి వేషధారణ – అందుకు సరియైన వనరులు కూర్చుకోవటం.

ఉదయం ప్రార్ధన, సాయంకాలం ప్రార్ధన, బుధవారం ప్రార్ధన, ఆదివారం ప్రార్ధన చక్కగా జరుగుతుంది. అది క్రైస్తవ మతారాధన. క్రీస్తుతో కలసి చేసేది కాదు. అసలు వాక్యము చెప్పినా పాటపాడినా ఎంతమంది దేవునిని తలంచుకుంటూ ధ్యానము చేస్తూ పాట పాడుతున్నారు? ప్రార్ధన చేస్తున్నారు? బైబిలు చదవటం – ఇతరులకు బోధించటానికి గాని తను తన జీవితం సిద్ధపరచుకోవటానికి కాదు.

ఇప్పుడు అంతఃరంగ పురుషుడు బక్కచిక్కి పోతున్నాడు. బాహ్యపురుషుడు సుందరాంగుడవుచున్నాడు. ఇదేదో బాగుంది, దీనిని అలాగే కొనసాగించాలంటే?

వాక్యములో నివశించే విశ్వాస సహితమైన ఆరాధన కంటే బాహ్యములో ప్రజల కొరకు ప్రజలముందు విశ్వాసిగా కనబడే తాపత్రయము. అందుకు వనరులకై అన్వేషణ.

క్రీస్తులోనుండి దూరమైనవారు మాట్లాడేవారు – సేవ – పాడలు పాడేవారు – బైబిల్సు అమ్మేవారు మీటింగులు పెట్టేవారు, పాఠశాలలు స్థాపించే సేవ వీటన్నిటికి పెట్టుబడి. యేసుప్రభువును డైరెక్టుగా అడిగి సంపాదించుకున్నప్పుడే అది యేసుప్రభువు సేవ అవుతుంది. ఈ లోకములో ఏ మనిషిని కాని, ఏ సంస్థను కాని అడిగి సంపాదించుకొంటే ప్రభువుకు ఏమి సంబంధం లేనిదే అలా నడిపిస్తే అది మనలను మనం సముదాయించుకోవటం అంతరంగములో మనం హీనులమవడం.

దేవుని సేవకుడెప్పుడు ఇతరులకు పంచి పెట్టేవాడిగా ఉండాలి. ఇతరులను యాచించే వానిగా ఉండకూడదు. దేవుడు నేరుగా మనకెలా ఇస్తాడు అని అడుగుతారు? మనం హృదయంలో కూడా హృదయ పూర్వకముగా ఇతరుల సొమ్ము చందాగా అయినా ఆశిస్తే అది ప్రభువుకు సంబంధము లేనిది. అలా మనం అడుగకుండా మన చేతిలోనికి వచ్చేది అది దేవుడిచ్చినది.

మార్కు సువార్త 8వ అధ్యాయములో బహు జనులు కూడి రాగా వారికి తిననేమియు లేదు. వారు ఆకలిగొనియున్నారు. యేసుప్రభువు ఆకలిగొనియున్నాడు. శిష్యులు ఆకలిగొనియున్నారు. అయితే యేసు రొట్టెలు పట్టుకొని కృతజ్ఞతా స్తుతులు చెల్లించి, విరచి, వడ్డించుటకై తన శిష్యులకిచ్చెను. ముందు వడ్డించండి. వాక్యోపదేశము పొందినవారు వారు ముందు తృప్తి చెందాలి తర్వాత వాక్యోపదేశకుడు తినాలి. వడ్డించగా మిగిలినది శిష్యులు

తినాలి?

కాని – విశ్వాస జీవితములో నుండి బయటకు వచ్చిన తర్వాత రేపటి కొరకు కూర్చుకోవటం ప్రారంభమైనది. క్రిస్టియన్ బుక్ సెంటరును వ్యాపార కూడలిలో ప్రారంభించి – ఆహా ఎంత గొప్ప సేవ ప్రారంభించాను. వంద సంవత్సరములుగా పట్టణములో లేని బైబిల్ షాపును ఒంగోలులో ప్రారంభించాను. ఎంత గొప్ప సేవ! బైబిలు షాపుకు వచ్చిన పెద్దలు ఎంతో అభినందిస్తుంటే – ఈ బైబిలు షాపును ఎలా పెద్ద షాపుగా చెయ్యాలనే ఆరాటం.

ఒకరోజు తడ ఊరికి వెళ్ళి సాయంకాలం నాలుగు గంటలకు తిరిగి వచ్చేటప్పటికి భుజానికి బైబిల్ సంచి తగిలించుకొని బయట నిలుచొని నాకోసం ఎదురుచూస్తున్న ఓ ముప్పయి సంవత్సరముల బెంజమిన్ కృపానిధిగారు కనిపించారు.

కరీంనగర్ పట్టణంలో రెవరెండు స్కాట్ అనే దొరగారితో కలసి గ్లాడ్ టైడింగ్స్ అనే సంస్థలో పని చేస్తున్నారు. లోపలికి వచ్చి కూర్చున్న తర్వాత కరీంనగర్ పట్టణం కేంద్రంగా పనిచేస్తూ ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని ముఖ్య పట్టణాలలో క్రైస్తవ గ్రాంధాలయాలను స్థాపిస్తూ పెట్టుబడి పెట్టి పనిచేసేవారికి జీతాలు ఇంటి అద్దెలు చెల్లిస్తూ బైబిలు గ్రంధాన్ని ప్రజలందరికి అందుబాటులోనికి అందించే సేవ వారు చేస్తున్నారని తెలుసుకున్నాను.

ఎంత గొప్ప సేవ! ఒకరికి ఒక వాక్యము చెబితే తర్వాత మర్చిపోవచ్చును. కాని చేతిలో వాక్యం పెట్టి వస్తే ఆ వాక్యమే మాట్లాడుతుంది. బైబిలు షాపు వలన మీకు ఏమి లాభం ఉండదుకదా? ఎందుకు బాడుగలు ఇంటి అద్దెలు చెల్లిస్తూ నడిపిస్తున్నారు? అని నన్ను అడిగారు.

ఇది సేవ అని – విశ్వాస సంబంధమైన సేవ అని ప్రారంభించాను అని చెప్పాను. అయితే మా దగ్గర ఉన్న అన్ని రకాల బైబిళ్ళు ప్రస్తుతము మీకిస్తాము. మీరు వాటిని అమ్మి మీ కమీషన్ తీసుకొనండి అన్నాడు. అడుగకుండానే దేవుడు ఈ దీవెన నాకనుగ్రహించాడు.

అలా కృపానిధిగారికి ఇద్దరు మొగ్గపిల్లలు ఇద్దరు ఆడపిల్లలు – అంతా చిన్నపిల్లలే! అలా మొదలైన ఈ పరిచయము తర్వాత ఆధ్యాత్మిక మార్గములో అభివృద్ధి చెందింది. తరచుగా ఆయన ఒంగోలు వచ్చినప్పుడల్లా మాకు ఆత్మీయత ఎక్కువ అయింది.

1967లో అనాధ శరణాలయమునకు అమెరికా సహాయం దేవుడనుగ్రహించినందున దానిని నడిపే బాధ్యత మా నాయన చేతిలోనికి వెళ్ళింది. ఇప్పుడు విశ్వాసము ప్రార్ధన అనే మూలములు లేకుండానే పని గడిచిపోతుంది. అయితే ఆఫీసు, రాతపని పిల్లల తరపున వారి వారి పోషకులకు ఉత్తరాలు వ్రాయించడం, పోస్టులు పంపించడం ఇటువంటి బాధ్యతలు పెరిగిపోయినందున పుస్తకశాలకు నా రెండవ తమ్ముడు విజయచంద్రకు అప్పచెప్పి నేను ఇంటివద్ద ఏర్పాటు చేసుకున్న ఆఫీసులోనే పనిచేస్తున్నాను.

తర్వాత చిన్న ప్రింటింగ్ ప్రెస్ కొని కరపత్రాలు ప్రింటు చెయ్యసాగాము. అవి ఈ లోక సంబంధమైనవికాక పోయినా యేసుప్రభువుతో సంబంధము లేని కార్యక్రమాలు. యేసుప్రభువుతో సంబంధము లేని ప్రతి చోట అదేదైవ సేవా కార్యక్రమమైన సైతానుతో నడిపించబడేది. ఎందుకంటే సైతాను కంటె నమ్మకమైన పాస్టరు మరెవరు ఉండరు.

చిన్నగా లోకము లోనికి జారిపోయాను. ఏమాత్రము కష్టం లేకుండానే బాధలేకుండా చాలా భక్తిగల జారుడు నొప్పిలేని జారుడులో ముందు ఈ లోక స్నేహితులు ఎక్కువయి, పాత స్నేహితుల పరిచయము పెరిగి, పాత అలవాట్లు ఒక్కొక్కటిగా మరలా నా మీద పెత్తనం చేయసాగాయి. అవన్ని రహస్యంగా నిలచి ఉండేవి.

ఆత్మీయము – ఆత్మలో బలహీన పడిన తర్వాత నేను తీసుకొనిన నిర్ణయాలు కూడా బలహీనమయినవే. వాటిని బలమైనవిగా రూపుదిద్ది లోకానికి చూపించసాగాను. దేవునికి వ్యతిరేకముగా నేను చేసే పని – నా నిజాయితీకి నిదర్శనముగా నిరూపించసాగాను. ఆ నిరూపణలోనే చిన్న నాటి (పన్నెండు సంవత్సరాలు)రాయపాటి పుష్పాంజలి రెండవ భార్యగా వచ్చింది.

## క్విజ్ జనవరి నెల ప్రశ్నలు 103

పాఠకులను వాక్యపు జ్ఞానంలో పెంచటమే ఈ శీర్షిక ఉద్దేశ్యం.

**మత్తయి 15 నుండి 21వ అధ్యాయము వరకు**

**1. యేసుని ప్రేమించిన పేతురు - మరణము నీకు దూరమగు గాక అనగా ప్రభువు 16:23లో ఎందుకు అంత కఠినముగా గద్దించినారు?**

**2. 17:24లో చెప్పబడిన అరషెకెలు ఎవరికి చెల్లించవలెను?**

### ఈ నెల పోషకులు :

**నవంబరు 23 నుండి డిశెంబరు 24, 2013 వరకు మాకు చేరినవి.**

| | | |
|---|---|---|
| శ్రీమతి బిందు నిమ్మగడ్డ సుధీర్ | బెంగుళూరు | 5వేలు |
| శ్రీ యడవల్లి ప్రసాదరావు | హైదరాబాద్ | 2000 |
| శ్రీమతి కె. విక్టోరియా రుక్మిణి, | మార్కాపురం | 2000 |
| శ్రీమతి నాగేశ్వరి భాస్కర్ | హైదరాబాద్ | 1000 |
| డా. పిక్కిలి హుస్సేనయ్య | బేస్తవారిపేట | 1000 |
| బ్రదర్ షాలేమ్ విక్రాంత్ వర్ధన్ | గుంటూరు | 1000 |
| డా॥ జడ్.సి. దేవదానం | కర్నూలు | 1000 |
| శ్రీ చేబ్రోలు సాల్మన్‌రాజు | నరసారావుపేట | 1000 |
| బ్రదర్ సి.ఎల్.హెచ్. బెన్నిసన్ | బెంగుళూర్ | 1000 |
| అపోస్తలుడైన ఎబినెజరు | హైదరాబాద్ | 500 |
| బ్రదర్ మద్దిరాల బోయజు | ఒంగోలు | 500 |
| శ్రీ డి.జి. రాజేశ్వర్‌రావు | విశాఖ | 500 |
| శ్రీ యం.యస్. కృష్ణమూర్తి | చీరాల | 500 |
| శ్రీమతి పులుకూరి సూర్యకాంతమ్మ | బెంగుళూరు | 500 |
| శ్రీమతి కూచిపూడి సౌభాగ్యం | ఒంగోలు | 500 |
| శ్రీ తెంటు చంద్రశేఖర్ | విజయవాడ | 200 |
| శ్రీమతి శ్రీదేవి | భీమిలి | 200 |

✦ ✦ ✦

| | | |
|---|---|---|
| డా. పద్మాకర్ | హైదరాబాద్ | 5000 |
| డా. శ్రీమతి సుగుణమ్మ | పులివెందుల | 5000 |
| శ్రీ మారెప్ప | చెన్నై | 2000 |
| శ్రీమతి సింధూర మాధవరావు | విజయవాడ | 1500 |

### డిశెంబరు నెల ప్రశ్నలకు జవాబులు:

**శ్రీ పంతగాని గ్రేషియస్ - 9490047249**

**1. మత్తయి 10:9లో చెప్పబడిన 'జాలె'ను గూర్చి ఎప్పుడైనా ఆలోచన చేసితిరా? అదేమి?**

**జ.** ప్రయాణించునపుడు నగదు తీసుకొని వెళ్ళకుండా అవసరమైన చోట మార్చుకొనుటకు వీలుగా వెంటపెట్టుకొని వెళ్ళే హామీ పత్రము.

**2. మత్తయి 14:9లో ప్రమాణము నిమిత్తము, ...అన్న మాటలలో సత్యమున్నదా? 6:19,23; 10:23**

**జ.** లేదు, ప్రవక్తయైన యోహానును హేరోదు చంపగోరెను 14:5. గనుక ప్రమాణము ఒక వంక మాత్రమే.

**డిశెంబరు నెల ప్రశ్నలకు జవాబులు వ్రాసినవారు :**

శ్రీమతి బత్తుల ఆనీమేరి (హైదరాబాదు)
శ్రీమతి టి. క్రిస్టియానమ్మ (నందికొట్కూరు)
శ్రీమతి ఎ. సరోజిని (గద్దలగుంట)
బ్రదర్ బి. జీవరత్నం (హైదరాబాదు)
శ్రీమతి గుత్తికొండ అన్నమ్మ డానియేల్ (నరసరావుపేట)

| | | |
|---|---|---|
| శ్రీమతి పావని పాల్ | తెనాలి | 1000 |
| రెవ.డా.కె. జోసఫ్ | ఒంగోలు | 1000 |
| శ్రీ సర్వోత్తమ్ | కడప | 1000 |
| శ్రీ విజయబాబు | గుంటూరు | 1000 |
| శ్రీమతి విజయ జయదేవ్ | నరసరావుపేట | 1000 |
| శ్రీమతి ప్రశాంతి శేఖర్ | వెంకటగిరి | 1000 |
| శ్రీ జి.యస్.యస్.ప్రసాద్‌రావు | విశాఖ | 500 |
| శ్రీ ఎన్.జె.వి. ప్రసాద్‌రావు | విశాఖ | 500 |
| శ్రీ పరిశెపోగు కృపారావు | నెల్లూరు | 500 |
| శ్రీ ముద్దా సామ్యేల్ విల్సన్ | నెల్లూరు | 500 |
| శ్రీ యోగేశ్వరరావు | నరసరావుపేట | 300 |
| శ్రీ హరకుమార్ | నెల్లూరు | 200 |
| శ్రీ హేమంత్ కుమార్ | నెల్లూరు | 200 |

# మతమార్పిడి వాస్తవమా?

13

**గుండాబత్తిని, విశాఖ**

**12. క్రైస్తవులు దేశభక్తులు :**

**1.** క్రైస్తవులు మతమార్పిడి చేయుట ద్వారా హిందూ ధర్మానికి భంగము కలిగిస్తున్నారనే - ఒక అభియోగము ఉంది. కాని ఆ అభియోగము వట్టి అబద్ధము. హిందూ ధర్మము కరాబ్ కావడానికి - క్రైస్తవుల ఉపదేశానికి ఏ సంబంధము లేదు.

**2.** యేసుప్రభువుగాని, ఆయన ఉపదేశము గాని, ఆయన సంఘము గాని - ఎక్కడున్నా అక్కడి ప్రజలకు ఆశీర్వాదమే తప్ప అనర్థముండదు.

**3.** క్రైస్తవులు ఏ దేశములో ఉంటే - ఆ దేశ ప్రభుత్వానికి నమ్మకముగా ఉండమని యేసు ప్రభువు చెప్పాడు.

**4.** దేశప్రజల కొరకు, అధికారుల కొరకు, ప్రభుత్వము కొరకు ప్రార్థన చేయమని బైబిలు బోధిస్తుంది.

ఈ వాక్యం చూడండి : మనము సంపూర్ణ భక్తియు మాన్యతయు కలిగి, నెమ్మదిగాను సుఖముగాను బ్రదుకు నిమిత్తము, అన్నిటికంటె ముఖ్యముగా మనుష్యులందరి కొరకును, రాజుల కొరకును, అధికారులందరి కొరకును విజ్ఞాపనములును, ప్రార్థనలును, యాచనలును, కృతజ్ఞతా స్తుతులును చేయవలెనని హెచ్చరించుచున్నాను. ఇది మంచిదియు, మన రక్షకుడగు దేవుని దృష్టికి అనుకూల మైనదియునై యున్నది. 1తిమోతి 2:1-3

**5.** అందుచేత క్రైస్తవ ఆలయాలలో, ఇండ్లలో జరిగే ప్రార్థనా సమావేశాలన్నిటిలో - ఇండియా క్షేమం కొరకు, భారతీయ భద్రత కొరకు, రక్షణ కొరకు నిత్యము ప్రార్థనలు చేస్తూ ఉంటారు. క్రైస్తవుల భక్తి హిందూ మతానికి హాని చేయదు.

**6.** కావున క్రైస్తవులవలన హిందూధర్మానికి భంగము కలుగుతుందనే భావన - సత్యదూరమైనది.

## 13. ధర్మప్రచారాన్ని క్రైస్తవులే ఎక్కువగా చేస్తుంటా రెందుకు?

**1.** క్రైస్తవులు తమ విశ్వాసాన్ని ఎందుకు ప్రచారం చేస్తున్నారో మీకు సవిస్తరంగా తెలియజేయాలని కోరుచున్నాను.

**2.** రెండు వేల సంవత్సరాల క్రితము యేసుప్రభువు ఇశ్రాయేలు దేశమునందలి బెత్లేహేము అనే ఊరిలో అవతరించారు. పురుషుని పొత్తెరుగని, పరిశుద్ధ కన్యయైన మరియ అనే స్త్రీ ద్వారా, దేవుని పరిశుద్ధాత్మ వలన యేసుప్రభువు మానవునిగా జన్మించారు.

**3.** తాను దేవుని కుమారుడననియు, లోకమునకు వెలుగుననియు, నేనే మోక్షమునకు మార్గమనియు, మానవులయొక్క పాపపరిహారము నిమిత్తము సిలువలో తన పవిత్ర రక్తము చిందించుటకు దేవుడు ( తండ్రి ) తన్ను పంపారనియు, యేసుప్రభువు బోధించెను.

**4.** తాను చెప్పేది సత్యమని ఋజువు చేయుటకు, ఆయన ఎన్నో సూచక క్రియలను, మహత్కార్యములను చేశారు. తాను సిలువపై మరణించి, మూడవరోజున తిరిగిలేస్తానని యేసుప్రభువు చెప్పారు. తాను చెప్పిన ప్రకారమే ఆయన సమాధి నుండి మూడవ రోజున తిరిగి లేచారు.

**5.** యేసుప్రభువు మరణము నుండి తిరిగి లేచిన తరువాత, నలుబది రోజులు తన శిష్యులతో కూడ ఉండి, అందరూ చూస్తుండగా ఒలీవల కొండపైనుండి ఆరోహణమై పరలోకానికి వెళ్ళిపోయారు.

**6.** ఆయన బ్రతికియున్న దినములలోను, తిరిగివెళ్ళిపోయే సమయములోను, తన శిష్యులకు ఒక గురుతర బాధ్యత అప్పగించి వెళ్ళారు. "నేను యావత్ మానవాళి కొరకు సిలువలో ప్రాణము పెట్టాను. నా రక్తము ద్వారా పాప క్షమాపణ కలుగుతుంది. ఈ సందేశాన్ని (సువార్త) లోకమంతట తెలియజేయండి. నమ్మి బాప్తీస్మము పొందిన వారు రక్షింపబడతారు. నమ్మనివారికి శిక్ష విధింప బడుతుంది" అని చెప్పి వెళ్ళారు.

**7.** నా యందు విశ్వాసముంచినవారి కొరకు నేను పరలోకములో నివాసములు సిద్ధపరుస్తాను. మరల తిరిగి ఈ లోకానికి వస్తాను. ఈ సువార్త సేవలో మీకు ఎన్నో కష్టాలు ఎదురౌతాయి. మనుష్యులు మిమ్ములను అపార్థము

చేసుకుంటారు. మిమ్ములను హింసిస్తారు, చంపుతారు. అలాంటి పరిస్థితులలో మీరు కీడుకు ప్రతి కీడు చేయవద్దు. వారి కొరకు ప్రార్థన చేయండి. వారిని శపించవద్దు. దీవించండి అని యేసుప్రభువు తన శిష్యులకు సూచనలిచ్చి వెళ్ళారు.

**8.** అప్పటి నుండి క్రైస్తవ సంఘము తమ ప్రభువు తమకిచ్చిన బాధ్యతను భుజాన వేసుకొని, దేశదేశాలకు వెళ్తూ, పట్టణాలనక, పల్లెటూర్లనక, మూలమూలకు వెళ్ళి, ఈ సువార్త సేవ చేస్తున్నారు. అంతే తప్ప – ఇది మత ప్రచారమూ కాదు, మత మార్పిడి కాదు.

**9.** తమ తోటి మానవుల యెడల ప్రేమ కలిగి, మా వలె ఇతరులు కూడ దేవుడనుగ్రహించు పాపక్షమాపణ రక్షణ పొందాలని, యేసుప్రభువు ద్వారా దొరికెడి శాంతి ఇతరులు కూడా ఉచితముగా పొందాలనే సద్భావముతోనే సువార్త ప్రకటిస్తున్నారు.

**10.** కొందరు ఉద్యోగాలు కూడా వదిలేసి, త్యాగబుద్ధితో ఈ సువార్త సేవకై ఎన్ని కష్టాలైనా పడి, సేవ చేస్తున్నారు. అందరు నిజదైవాన్ని తెలుసుకోవాలని ఎన్నెన్నో రోజులు ఉపవాసాలుండి, ప్రార్థనలు చేస్తుంటారు. ఇది సాటి మానవుల సంక్షేమము కొరకు చేసెడి గొప్ప త్యాగమే తప్ప మత ప్రచారము కాదు.

**11.** క్రీస్తు సందేశమువలన ఎందరో మారుమనస్సు పొంది, తమ బ్రతుకులను మార్చుకొని శాంతియుతంగా జీవిస్తున్నారు.

**12.** సువార్తికులు కొండల్లోనికి, కోనల్లోనికి వెళ్ళి అనాగరికుల మధ్య కాపురాలు చేస్తూ వారికి భక్తిని, నాగరికతను నేర్పిస్తున్నారు. లిపిలేని వారి భాషకు లిపి తయారు చేసి – వారికి చదువు నేర్పిస్తున్నారు. వారికి వైద్యసేవలందిస్తు న్నారు. ఎన్నో తరాలనుండి చీకటిలోనున్న వారి బ్రతుకులను వెలుగుతో నింపుతున్నారు.

**13.** ఈ సేవను అభినందించుటకు బదులుగా అపార్థము చేసుకొని ద్వేషించేవారు బయలుదేరారు. ఈ మంచి పనులన్నిటిని ప్రక్కనపెట్టి కేవలం మభ్యపెట్టి మతమార్పిడి చేస్తున్నారని నిందిస్తున్నారు.

**14.** ఈ సువార్త సేవ దేవుడు సంకల్పించిన ప్రణాళిక. కనుక ఈ దైవకార్యమును అపార్థం చేసుకొని దీనికి వ్యతిరేకమైన ప్రయత్నాలు చేస్తే దేవుని శాపం వస్తుంది. అనేక నిస్వార్థ సేవలతోపాటు ఇతర అన్ని మతాలవారికి ప్రేమతో సత్యమును ఉన్నది ఉన్నట్లుగా క్రైస్తవ బోధకులు విస్తృత ప్రచారం చేస్తూ యేసుప్రభువు తమకిచ్చిన ఆదేశమును అమలుపరుస్తున్నారు.

### 16. హిందూ ఆలయాలను అపవిత్రపరచేదెవరు?

**1.** తిరుమలలో క్రైస్తవులు ఉద్యోగాలు చేస్తూ – యేసుక్రీస్తును ఆరాధిస్తున్నారు. ప్రార్థనలను జరిపిస్తున్నారు. కరపత్రాలు పంచుతున్నారు. అందువలన తిరుమల అపవిత్రమవుతుందని, క్రైస్తవులైన ఉద్యోగులను తిరుమల నుండి వెళ్ళగొట్టాలని ఆ మధ్య చాలా గొడవలు చేశారు, చేస్తున్నారు. ఇందుకు కొన్ని ఉదాహరణలను చూడండి :

**హిందూ పుణ్యక్షేత్రాల్లో అన్యమత ప్రచారాన్ని అరికట్టాలి –** సిఎంను కోరిన పరిపూర్ణానందస్వామి

హైదరాబాద్, న్యూస్‌టుడే : హిందూ పుణ్యక్షేత్రాల్లో అన్యమత ప్రచారాన్ని అరికట్టాలని శ్రీ పీఠం పీఠాధిపతి

**తరువాయిభాగం 15వ పేజిలో**

పాఠకులకు, వ్యాసకర్తలకు,పత్రిక సహకారులకు
నూతనసంవత్సర శుభాకాంక్షలు

11 # నా ఏడ్పును - ఆనంద నవ్య జీవితమును

**రచన - యస్. తాయప్పన్**

దేవుని యొక్క బిడ్డగా మనం మార్పు చెందుటకు ఏమి చేయవలయునని చెప్పుటకే ముందు ఉదాహరణగా బాప్తిస్మము పొంది మనకు మార్గం చూపెను. మన పేర్లు జీవగ్రంథమందు వ్రాయబడాలంటే మొదట మనము మునిగి బాప్తిస్మము పొందాలి. యేసుక్రీస్తు బాప్తిస్మము పొంది ప్రార్థన చేయుచుండగా ఆకాశము తెరువబడి పరిశుద్ధాత్మ శరీరాకారముతో పావురమువలె ఆయన మీదికి దిగివచ్చెను. అప్పుడు నీవు నా ప్రియ కుమారుడవు, నీయందు నేనానందించుచున్నానని యొక శబ్దము ఆకాశము నుండి వచ్చెనని లూకా 3:21-23 నందు చూస్తున్నాం. అలాగే మనకొరకు ఆఖాశము తెరువబడును. అలాగే మనమీదను పరిశుద్ధాత్మ దిగి అభిషేకించును పరిశుద్ధాత్మ వరములను పొందుకొందురని అపో.కా. 2:38 చెబుతున్నది. మనము మునిగి బాప్తిస్మము పొందుకొనునప్పుడు మనము దేవుని యొక్క ప్రియకుమారులు / కుమార్తెలుగా మారుతాం. దేవుడు మనయందు ప్రియమైయుండును.

వేరే ఏ ఒక్కరి చేతను ఎవరివలనైననూ దేని చేతనూ, ఎలాంటి మంచి క్రియలచేతనైననూ "యోగా" చేతనైననూ మనము చేసిన పాపములను పోగొట్టుకొనలేము. పాపక్షమాపణ ఇవ్వలేము. ఈ కార్యాలు మనలను పరలోకమునకు తీసుకెళ్ళవు. అవి యేసుక్రీస్తును, మన సొంత రక్షకునిగా అంగీకరించి, ఇంతవరకు మనము చేసిన పాపములను ఒప్పుకొని, వాటిని విడిచిపెట్టి తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ నామమందు మునిగి బాప్తిస్మము పొందుకొన్నప్పుడు మాత్రమే మనము పరలోకం వెళ్ళగలం.

ఎప్పుడు నాకు ఈ సత్యం తెలిసినదో, వెంటనే నేను, నా కుమారుడు కార్తిక్ మునిగి బాప్తిస్మము పొందుటకు సమర్పించాం. ఎప్పుడు నేను బాప్తిస్మము పొందుటకు తీర్మానించానో, అలా పొందుకొనుటకు నేను ఎవరిని కన్సల్ట్ చేయలేదు. నా భార్యను కూడా నేను అడగలేదు. నేను నా నాల్గవ వయస్సులోనే నా తండ్రిని పోగొట్టుకొన్నవాడను. దాని తర్వాత నా అన్న మాత్రమే నా తండ్రి స్థానంలో నుండి నన్ను పెంచాడు. ఇంతవరకు అతనిని అడగకుండా ఏదియు నేను చేసినవాడను కాను. అలాగే ఆయన కూడా నన్ను అడగక ఏదియు చేసినవాడు కాడు. మా ఇరువురి మధ్య అలాంటి ఒక పరస్పర ప్రేమ, ఆప్యాయత, ఏకత్వమనసు కాని ఈ బాప్తిస్మము పొందు విషయమందు నేను నా అన్నను కూడా కన్సల్ట్ చేయలేదు.

ఎందుకంటే ఇది నాకును ఈ సర్వలోకమును సృష్టించిన సర్వేశ్వరునికి గల ప్రత్యేకమైన సంబంధం. అందుకే నేను ఎవరిని అడుగలేదు, దేనిని గూర్చియు ఆలోచించలేదు. కాస్త కూడా వెనుకంజవేయలేదు. నా జాతి, మతం, బంధువులు, సొంతపువారు, పొరుగింటివారు, స్నేహితులు ఎవరిని గూర్చియు ఆలోచించలేదు. ఎందుకంటే వీరెవరిచేతను ఇవి దేనిచేతనైననూ నన్ను పరలోకం తీసుకెళ్ళలేరు అని తేటతెల్లగా అర్థం చేసుకొని సమయమును పోనియ్యక, వెనుకాడక దేనిని గూర్చియు చింతపడక వెంటనే నేనునూ నా కుమారుడు కార్తిక్‌ను అమెరికాలోనే బాప్తిస్మము పొందుకొనుటకు తీర్మానించాము.

కార్తిక్ వీల్‌చెయిర్‌లో ఉన్నట్టుగానే బాప్తిస్మము పొందుటకు విశేష ఏర్పాట్లు సిటిబైబిల్ చర్చ్ నందు చెయ్యబడ్డది బాప్తిస్మము పొందునప్పుడు అంతవరకు కరములను కూడా పైకెత్తలేని స్థితిలో ఉండిన కార్తిక్ మొట్టమొదటిగా రెండు చేతులను పైకెత్తును. నా బాప్తిస్మమునకు ముందు నేను పంచుకున్న సాక్ష్యం అనేక అమెరికన్ల కళ్ళ నుండి కన్నీటిని, కరఘోషమును ఏర్పరచినది. భారతీయ క్రైస్తవ స్నేహితులు అందరునూ ఆ రోజు మా బాప్తిస్మమును చూసి ఆనందించి దానిని వారి కుటుంబములో జరిగే ఉత్సవంగా జరుపుకున్నారు. మా జీవితంలో మరచి పోలేని ఒక దినమది!

### ఇహమందు పరలోక జీవితం :

నీయందు భయభక్తులు గలవారి నిమిత్తము నీవు దాచి యుంచిన మేలు యెంతో గొప్పది. కీర్తనలు 31:19

ఇప్పుడు నేను ఒక పాపము చేయ నాకు ఎన్ని లక్షలరూపాయలు దొరికినను, దానిని నేను నా మనస్సునందైననూ కూడా ఆశీర్వాదమును, కృపయును ప్రభువు పరిశుద్ధుడుగా జీవించి నన్ను మాత్రం కాక కోట్లాదిమందిని అలాగే పరిశుద్ధులుగా అతని స్వరూపముగా మార్చుతున్నాడు. అందుకై అతనికి వందనములు. ఆ పరిశుద్ధతయందు నేను ఇంతవరకు అనుభవించని ఒక సమాధానమును, ఆనందమును, విశ్రాంతిని, ఆ పరలోక జీవితమును నేననుభవించుచున్నాను.

బియ్యం బియ్యం కొట్టులోనే దొరుకును – బట్టల అంగట్లో కాదు :

ఆహారము కానిదాని కొరకు మీరేల రూకలిచ్చెదరు? సంతుష్టి కలుగజేయని దాని కొరకు మీ కష్టార్జితమును ఎందుకు వ్యవపరచెదరు? యెషయా 55:2

మేము ప్రస్తుతం ఆరాధనకు వెళ్ళుచున్న తాంబరం చిట్లపాక్కం ప్రాంతంలో ఉన్న మహిమగల సీయోను క్రైస్తవ సంఘమునకు వచ్చు వారిలో పదిశాతం విశ్వాసము తప్ప మిగిలినవారందరును కూడా హిందువులే. జీవితంలో ఎన్నో కష్టాలు పడి, విశ్రాంతి లేక, సమాధానం లేక, ఎవరి ద్వారానైనా నిజమైన దేవుణ్ణి తెలుసుకొని ఇక్కడైనా మనకు ఓ విమోచన కాలం రాదాయని "సాహసంతో" వచ్చినవారు.

అవును యేసును నమ్ముకొని రావాలంటే నిజమైన ధైర్యసాహసం అవసరం. మాకు తెలిసిన కొందరు హిందూ స్నేహితులు మా జీవితంలోను, క్రీస్తులోనికి వచ్చిన పలువురి జీవితంలోను దేవుడు చేసిన అద్భుతములను, మేళ్ళను మేము సాక్ష్యముగా చెప్పుట విని, పలురకాల గుడిగోపురాల కెళ్ళి ప్రార్థించి మ్రొక్కుబడ్లు చెల్లించినను తీరని సమస్యల కొరకు, యేసయ్య దగ్గర చెప్పి ప్రార్థించమని అడిగెడివారు. యేసుక్రీస్తు యొద్దకు వస్తే మేలు దొరుకును. సమస్యలు తీరును, వ్యాధులు స్వస్థమవును, సమాధానం దొరుకునని వారు చూచి నమ్మిననూ వారు యేసు యొద్దకు వచ్చుటకు ఒక ధైర్యసాహసం లేదు. మన బంధువులు, పొరుగింటి స్నేహితులు ఏమి చెబుతారో అనే భయం, వీరెవరికోసం భయపడుచున్నారో వారిలో ఏ ఒక్కరు కూడా వీరి కష్టములు తీరుటకు ఎలాంటి సహాయము చేయలేనివారు. అలాగుండియు వీరిని గూర్చి తలంచి భయపడుచున్నారు. ఈ భయమును, ఆందోళననూ, ఎదిరింపులు వచ్చిననూ వాటన్నిటిని ఎదిరించి సమాళించను ధైర్యంతో తెగించి యేసుయొద్దకు వచ్చువారే ఆయన యొక్క ఆశీర్వాదములను పొందుకోగలరు.

పరిశుద్ధ గ్రంథమందు మత్తయి 8వ అధ్యాయములోని ఒక సంఘటన. యేసుక్రీస్తు కొండదిగి వచ్చుచుండగా, గొప్ప జనసమూహము ఆయనను వెంబడించెను. అప్పుడు కుష్టరోగి వచ్చి ఆయనకు మ్రొక్కి ప్రభువా, నీకిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవనెను! అందుకు యేసు చెయ్యిచాపి వాని ముట్టి నాకిష్టమే, నీవు శుద్ధుడవు కమ్మని చెప్పగా తక్షణమే వాని కుష్టరోగము శుద్ధమాయెను. పైకి మనం చూచునప్పుడు యేసుయొద్దకు వాడు వచ్చుటయు శుద్ధమవుటయు ఒక సులభమైన కార్యముగా కనబడుచున్నది. కాని ఆ కుష్టరోగి యేసు యొద్దకు వచ్చుట ఎంత రిస్క్‌తో కూడిన పని తెలుసా? అయినను నమ్మకంతో ఆయన యొద్దకు వచ్చియున్నాడు. ఆ కాలమందు కుష్టరోగులను జనాలు ఎలా భావించారంటే ఈ కుష్టరోగులు ఘోరమైన పాపం చేసినందువల్లే ఈ వ్యాధి వీరికి వచ్చినదని తలంచి వారిని ఊరికి పొలిమేరలో వేరుపరచి వదిలేసేవారు. వారికి ఊరికిలోపల వచ్చుటకు అనుమతి లేదు. అలా ఎవరైనా ఊరిలోనికి వచ్చినట్లయితే చట్టప్రకారం రాళ్ళతో గొట్టి చంపెడివారు. ఇప్పుడు ఆలోచించి చూడండి.

ఆ కుష్టరోగి యేసు యొద్దకు వచ్చుటకు ఎన్ని ఆటంకాలు, కష్టాలు, ఎదిరింపులు, పడియుంటాడో కాని వాడు వాటన్నింటిని దాటి నమ్మకముతో యేసుయొద్దకు సహనముతో వచ్చినందువల్లే స్వస్థమాయెను. అలాగే ఆశీర్వదంగోరు వారు సంకోచనస్వభావమును విడిచి పెట్టి, నమ్మకముతో ముందుకు రావలయును. అలాగు వచ్చినపుడు వారి నమ్మకం ఎన్నడు వ్యర్థం కాదు.

# వాఙ్మయ పరిశోధకుడు

కొన్ని సంవత్సరాల క్రితం హైదరాబాదులో పే అండ్ అకౌంట్స్ ఆఫీసరుగా పనిచేస్తున్న శ్రీ యడవల్లి ప్రసాదరావుగారు నేను రచించిన "నా చిత్తానుసారుడు" అను పుస్తకాన్ని సికింద్రాబాద్‌లో కొని చదివి నాకు స్నేహితు డయ్యాడు. అప్పటినుండి హన్నాకృప పత్రికకు పోషకునిగా ఉంటూ మదర్ థెరిస్సా ఆత్మీయ అనుభవాలను ప్రతినెల రచిస్తూ వచ్చారు.

ఆ సందర్భములో హైదరాబాద్ వాసియైన శ్రీ దాస్‌బాబు గారిని గురించి పలుమార్లు నాతో ప్రశంశించే వారు. దాస్‌బాబుగారు మదర్ థెరిస్సాగారి దగ్గరకు వెళ్ళి ఆమె జీవితాన్ని వ్రాయాలని కోరితే మూడు నెలలు నాతో పాటుగా జీవించి, నేను చేసేపనులన్ని మీరు చేస్తే అప్పుడు వ్రాయటానికి అనుమతినిస్తానని అన్నారు.

సెంట్రల్ గవర్నమెంటులోను, ఢిల్లీలోను ఆంధ్రప్రదేశ్ అంతటా అనేక విధాలుగా చురుకుగా, సేవా కార్యక్రమాలలోను, పత్రికలకు ఎడిటర్‌గాను, రచయిత గాను ఉండిన దాసుబాబుగారు మదర్ థెరిస్సాగారి కోరిక మేరకు – మూడునెలలు కలకత్తాలోను ఇతర ప్రాంతాల లోను ఆమె మందులపెట్టె మోసుకుంటూ ఆమెతో తిరుగుతూ చలికి, గాలికి ఓర్చి కుష్ఠురోగుల వద్ద, అనాథుల వద్ద మదర్ థెరిస్సాగారితో కలసి సేవలందించి మూడు నెలల తర్వాత ఆమె జీవిత చరిత్రను వ్రాస్తే – యాభై ఒక్క వేల కాపీలు అమ్ముడుపోయాయని చెప్పారు.

అప్పట్నుంచి ఆయనను చూడాలన్న నా కోరిక – నాలుగు సంవత్సరాల క్రితం విశాఖపట్టణంలో వై.యం.సి.ఎ. లో ప్రముఖ పాత్ర వహిస్తున్న శ్రీ జయకుమార్ రావుగారి ఆహ్వానము మేరకు ఆంధ్రప్రదేశ్ కవి సమ్మేళనము నకు ఆహ్వానితుడనై సముద్రము ఎదురుగా ఉన్న వై.యం.సి.ఎ. గెస్ట్ హౌస్‌లో కవులకు శ్రీ జాలాది వారిద్వారా సన్మానాలు జరుగుతున్నప్పుడు మొదటిసారిగా శ్రీ దాస్‌బాబు గారిని చూడడంతో నెరవేరింది. కాని వారితో పరిచయము కాలేదు.

ఇది జరిగిన ఒక సంవత్సరము తర్వాత ఉదయం పది గంటలకు నా ఆఫీసులో ఫోన్ మ్రోగింది. దాస్‌బాబు గారు మాట్లాడుతున్నారు. 'ఏ దాస్‌బాబుగారు?' అని అడిగాను. 'హైదరాబాద్ నుంచి..' అన్నారు. కాని నేను నమ్మలేకపోయాను. 'మదర్‌థెరిస్సాగారి జీవితచరిత్ర వ్రాసిన దాస్‌బాబుగారా?' అని అడిగాను. 'ఔను' అన్నారు. అది నాకు గొప్ప భాగ్యంగా ఎంచుకున్నాను. ఆగష్టు నెల 11వ తారీఖున ఆంధ్ర క్రిస్టియన్ థియోలాజికల్ కాలేజి (లోయర్ ట్యాంక్ బండ్ వద్ద) నందు నిర్వహించు క్రిస్టియన్ రైటర్స్ సెమినార్‌కు దాస్‌బాబుగారు నన్ను ఆహ్వానించారు. నేను వారి పిలుపు మేరకు ఆ సభకు హాజరయ్యాను. ఆ సభ ముగిసిన తర్వాత హన్నాకృప 12వ వార్షికోత్సవ ఆహ్వాన పత్రిక వారికిచ్చి – మీరు హాజరు కావాలని అడిగాను. ఆయన ఒప్పుకున్నారు. కాని ఒక్క నిమిషమైనా విశ్రాంతి దొరకని దాస్‌బాబుగారు ఈ సభకు విచ్చేస్తారన్న పూర్తి నమ్మకము నాకు లేకుండినది.

2012వ సంవత్సరము హన్నాకృప మాసపత్రిక 12వ వార్షికోత్సవమును హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బాప్టిస్టు చర్చిలో జరుపనిశ్చయించాము. మేము ఒంగోలులో బయలుదేరేటప్పుడు నలుగురు ప్రముఖులకు సన్మానము చేయాలనుకున్నాము. వారిలో ప్రధముడు రెవ.డా.దాస్‌బాబు గారు.

దాస్‌బాబుగారు ఈ కాగితం మీద వ్రాయలేనన్ని క్రైస్తవ వ్యాపకాలలో ఉండి సాయంకాలం బంజారాహిల్స్ బాప్టిస్టు చర్చి వద్దకు – వారు, వారి స్నేహితులు ఎడ్వర్డు (స్టేట్ గవర్నమెంటు రీజనల్ ఇంజనీరుగారు క్రైస్తవ రచయితల సదస్సుకు ఎగ్జిక్యూటివ్ కమిటి మెంబర్‌గాను ఉన్నారు) గారితో కలిసి వచ్చారు.

సభ ప్రారంభము కాగానే దాసుబాబుగారు ఎడ్వర్డుగారితో కలిసి నాకు సన్మానము చేశారు. తర్వాత సభ నిర్వాహకులు దాసుబాబుగారికి, హన్నాకృప ఆనరబుల్ అడ్వయిజర్ శ్రీ యడవల్లి ప్రసాద్‌రావు (పే అండ్ అకౌంట్సు

ఆఫీసర్) గారికి సన్మానము చేశారు.

✢ ✢ ✢

2011వ సంవత్సరం ఆగష్టు నెలలో మధ్యాహ్నం రేడియో ఆన్ చేస్తే హైదరాబాద్ కేంద్రం నుంచి శ్రవంతి కార్యక్రమం ప్రసారమౌతోంది. అందులో శ్రీమతి ఝాన్సి కె.వి. కుమారి గారు – పట్నాయక్ అనేవారిని ఇంటర్వ్యూ చేస్తున్నారు. ఆమె అడిగే ప్రశ్నలు, పట్నాయక్‌గారు చెప్పే జవాబులు వింటుంటే, అది క్రైస్తవ ప్రోగ్రామ్‌లాగా, యేసుప్రభువు సువార్త వెదజల్లే కార్యక్రమం లాగా అనిపించింది.

అంతకుముందు ఝాన్సిగారితోటి నాకు పరిచయము లేదు, వారిని చూడలేదు. విశాఖపట్నంలో శ్రీ జయకుమార్‌రావు గారు ఏర్పాటుచేసిన క్రైస్తవ కవి సమ్మేళనములో ఆమె పాల్గొన్నారని నా కుమారుడు చెప్పాడు. అలా వారి ఫోన్ నెం. కనుక్కొని, వారికి ఫోన్ చేసి – 'రేడియో కార్యక్రమంలో క్రీస్తును పూర్తిగా ప్రచురిస్తున్న మీకు ఇబ్బందులు కలుగటం లేదా?' అని అడిగాను. అప్పుడు వారు ఆమె సాక్ష్యాన్ని నాతో చెప్పారు. కొంచెంసేపు మాట్లాడిన తర్వాత – ఏ మంగళవారమైనా హైదరాబాద్‌కి వచ్చి 'శ్రవంతి' కార్యక్రమంలో పాల్గొనమని నాతో అన్నారు.

అక్టోబర్ నెలలో హైదరాబాద్ వెళ్ళినపుడు వారు నా సాక్ష్యము రికార్డ్ చేసి, ఆంధ్రప్రదేశ్ అవతరణోత్సవ దినమున, నవంబర్ 1న బ్రాడ్‌కాస్ట్ చేశారు. అలా వారితో జరిగిన పరిచయం – వారు రిటైర్డ్‌మెంట్ అయినపుడు, వారి నూతన గృహ ప్రవేశములో, వారి ఇంటిలో జరిగిన వివాహమహోత్సవమునకు హాజరయ్యాను.

✢ ✢ ✢

కొన్ని నెలల తర్వాత దాస్‌బాబుగారు నాకు ఫోన్‌చేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థవారు నిర్వహించే సాంఘిక కార్యక్రమాలలో పాల్గొనమని అడిగారు. కాని నా సేవాకార్యక్రమములు సహకరించలేదు.

ఒక రోజు ఫోన్‌చేసి ఆరాధన టి.వి. వారు నిర్వహించే పోటీలకు రచయితగా నామినేషన్ పంపించ మన్నారు. నేను ఒప్పుకోలేదు. ఆయన చాలా బలవంతము చేశారు. దేవుడు మీకిచ్చిన అర్హతను మీరు ప్రదర్శించాలి అని చెప్పారు. కాని నా సేవా కార్యక్రమములు సహకరించ లేదు.

2013వ సంవత్సరం డిసెంబరు నెల ప్రారంభము లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రైస్తవ మైనారిటీల ఆర్థిక సంస్థ నిర్వహించు పోటీ కార్యక్రమమునకు క్రైస్తవ రచయితగా మీ నామినేషన్ నేను పంపిస్తున్నాను. మీరు రచించిన పుస్తకములన్ని పై సంస్థకు పంపించమన్నారు.

వారి మాటకు తలవొగ్గి పంపించాను. 17వ తారీఖున నేను క్రైస్తవుడిగా నిరూపించుటకు గవర్నమెంటు వారి సర్టిఫికేటు పంపమన్నారు. లేకపోతే పోటీలో పాల్గొన లేమన్నారు. నేను నా హైస్కూలు సర్టిఫికేట్ పంపించాను.

18 తారీఖు ఉదయం ఎనిమిది గంటలకు ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ మైనారిటి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ గారైన శ్రీ ఉమాశంకర్‌గారు ఫోన్‌చేసి నన్నభినందించి నేను రచయితగా అవార్డు పొందినట్లుగా చెప్పారు. 21వ తారీఖు ఉదయం ఖైరతాబాద్‌లోని ఆఫీసుకు రమ్మన్నారు. వెళ్ళాను. మొత్తం ఎనిమిది మంది ఎన్నిక చేయబడ్డవారితో కలుసు కున్నాను. సాయంకాలం 6 గంటలకు హైదరాబాద్ పబ్లిక్ గార్డెన్స్‌లోని జూబ్లిహాలులో 300మంది సభికులతో ఏర్పాటైన సభకు హాజరయ్యాను. మొదటివరుసలో మాకు స్థానం కల్పించారు. (గౌరవనీయులు శ్రీ యన్. కిరణ్‌కుమార్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు ప్రసంగించిన భాగము 13వ పేజిలో ఉన్నది.) నేను అవార్డు తీసుకొనుటకు స్టేజు మీదకు వచ్చినపుడు రెండు మాటలు ముఖ్యమంత్రిగారు నన్ను అభినందిస్తూ పలికారు. ఇరవై వేల రూపాయల చెక్కును, మొమెంటోను, నా చేతికిచ్చి, శాలువ కప్పి అభినందించారు. నేను వెనక్కి వచ్చేటప్పుడు సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి జయసుధగారు మరికొందరు అభినందించారు.

తరువాత ఉమాశంకర్ గారితో నేను ప్రత్యేకంగా

మాట్లాడేటప్పుడు నాకు ఆత్మీయుడు నా శ్రేయస్సు కోరిన దాస్‌బాబుగారు ఈ అవార్డును నిష్పక్షపాతంగా విడుదల చేయుటకు ఎంత కష్టపడ్డారో వివరించి చెప్పారు.

ఒంగోలు నివాసినైన నన్ను రచయితగా తీర్చి ప్రభుత్వము వారిచే గుర్తింపబడుటకు కారకుడైన నా ప్రభువుకు నేను కృతజ్ఞత చెల్లిస్తున్నాను. అదేవిధంగా నా శ్రేయోభిలాషియైన **శ్రీ దాస్‌బాబుగారికి, శ్రీ యడవల్లి ప్రసాదరావు** (జాయింట్ డైరెక్టర్)**గారికి**, నేను రచయితగా పాల్గొనటానికి నన్ను ప్రోత్సహించిన **ఝాన్సి కె.వి. కుమారిగారికి**, ఇంకా అనేక మిత్రులకు నా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను.

ఈ శుభ సందర్భమున నన్ను ప్రత్యేకంగా అభినందించడానికి విజయవాడలోని రైల్వే అసిస్టెంట్ ఆపరేటింగ్ మేనేజర్ మరియు ఏరియా ఆఫీసర్‌గా రిటైర్డ్ అయిన శ్రీ పెట్లూరి **రామకోటేశ్వరరావుగారికి , లక్ష్మిగారికి** నా కృతజ్ఞతలు తెల్పుకుంటున్నాను.

నా రచనలు – పోటీ కొరకు ఎ.పి.సి.యం.యఫ్. కార్పొరేషన్‌కు చేర్చుటకు కావలసిన సర్టిఫికేట్సు సమర్పించుటలో శ్రమించిన నా మూడవ కుమారుడు **ఏలియా చక్రవర్తి**కి, నన్ను ఎప్పుడు వెంబడిస్తూ అవార్డు తీసుకోవడానికి వెన్నంటి ఉన్న నా చిన్నకుమారుడు **నతనయేలు**కు నా దీవెనలు.



## Disciples of Jesus - 1. Simon Peter

By Mrs. sarojini

The names of the apostles of Jesus are given in four different lists in the New Testament. In Mark 3:14-19, in Mathew 10:2-4, in Luke 6:13-16 and Acts 1:13-16. In all these lists Peter's name stands first.

Peter was born in Bethsaida in Galilee. He was the son of Jona and was like him, a fisherman. Jesus saw Peter and his brother Andrew casting nets into the sea. They were first the Disciples of John, the baptist - when Jesus asked them to follow Hin, they left everything and followed. It was Jesus who named Simon as Cephas (Peter). He wanted these fishermen to catch men for the kingdom of God. Though he was an unschooled simple fisherman from Galilee, He was called to discipleship by jesus. He was the only disciple personally restored by the Lord.

Peter was a married man and when his mother in law was sick, Jesus healed her and she ministered to them. He was quick to obey the Lord. Once he walked on the sea by the command of Jesus. Peter was the only disciple who made great and revealing comfessions about God. In Caesarea Philippi when Jesus wanted to know whom they thought he was, Peter burst out "Thou art Simon bar - John, for flesh and blood has not revealed this to you, but my father, who is in Heaven". Jesus also said "you are Peter build my church. Peter and on this rock I will build my church and the gates of Hades shall not prevail against it. I will give you the keys of the Kingdom of Heaven and whatever you bind on the earth will be bound in Heaven and whatever you loose on the earth shall be loosed in Heaven. "Thus Peter proves to be the most powerful of all the twelve desciples. Undoubtedly, Peter was a man with the relevation of God. It is true God has choosen the poor the foolish, the weak and the base things of the world to bring to nothing the things of the end that no flesh should glory in His presence (1Cor 1:27-29)

At the same time there were accasions, when Peter was rebuked by Jesus. When Jesus was telling about the many sufferings he would undergo at Jerusalem and finally be killed. Peter said 'far be it from you Lord, this shall not happen to you" Jesus said "Get behind me, Satan. You are not mindful of the things of God, but the things of men"; We must remember thet christian life is a life of suffering like Christs. No crown without cross.

Peter was one among the choosen three disciples of God. Jesus took Peter, James and John to a high mountain and transfigured before them. Peter saw Moses and Elizah talking to Jesus and at once always quick to respond to situa-

tions. He was impulsive and impetuous but God wants us to be prudent.

Peter asks Jesus several important questions regarding a life of faith. Once he asked how many times we must forgive our sinning brother. He was asked to forgive not just seven times but seventy times seven  and Peter accepted the offer. If we want God to forgive our sins, it is true that we forgive our enemies all our life. Another time when Jesus preached that those who set their minds on wealth will not inherit the kingdom of God, Peter questioned Jesus as to what he would recieve having followed him leaving everything (Math 19:16-27). It appears that Peter followed Jesus for some gain. It is true that now - a - days many people wnat to follow Jesus for some material gain or prosperity. We must remember that Jesus came to save the sinners and give them eternal life in heaven.

Peter once said that he would lay down his life for christs sake but for fear of  his life, at the time of trail, he denied Jesus three times as fore told by Jesus. Yet before the ascention of Jesus he was made to confess his love for jesus three times. But this same timid and cowardly Peter, after recieving the holy spirit on the Pentecost day, turned out to be a courageous and enlightened preacher to proclaim that jesus is God and thousnads believed in Jesus. He did many miracles in the name of Jesus, strengthened the faith of believers who suffered persecution in the early church. (Acts 4:19,20 and 5:28,29)

Finally he ment to Rome where emporer Mero imprisoned him for converting his family members to christianity. After nine months Peter was brought out, scouraged and crucified with nine head down wards, a painful posture he himself choose because he counted himself unworthy to be crusified in the same way as his Lord. The bassilica of St.Peter's Cathedral in Rome is supposed to have been erected where Peter was cricified .

---


## సేవ అవకాశము

యూక్లి సొసైటి తరపున క్రింది జిల్లాలలో పనిచేయుటకు సేవ ఆసక్తి గలవారు కావలెను.

1. అనంతపురం
2. కర్నూలు
3. కడప
4. చిత్తూరు
5. నెల్లూరు
6. ప్రకాశం
7. గుంటూరు
8. కృష్ణా
9. విశాఖపట్నం
10. విజయనగరం
11. శ్రీకాకుళం

**విద్యార్హతలు :** ఇంటర్ / డిగ్రీ

**అర్హత :** మారుమనస్సు

అనుభవం కలిగి సేవ కొరకు ఆసక్తి ఉండాలి.

ది ప్రెసిడెంట్,
యూక్లి సొసైటి,
కృపాదానం వీధి,
క్లోపేట 6వ లైను,
ఒంగోలు, ఆంధ్రప్రదేశ్

**ఆఖరు తేది : జనవరి 20**

**ఫోన్ నెం. : 99088 22 365**

# సువార్తలలోని యేసు కథ



తను వారిని వదలివెళ్తున్నందుకు ఆయన విచారపడ్డాడు. తన శిష్యులు ఈ లోకంలో ఉండి సేవచెయ్యవలసిన అవసరం ఉంది కనుక – వాళ్ళను ఈ లోకంలోనుండి తీసుకెళ్ళమని ప్రార్ధించడంలేదు కాని దుర్మార్గుని నుండి వాళ్ళను రక్షించుము అని ప్రార్ధన చేస్తున్నాడు.

"నేను ఏవిధంగా ఈ ప్రపంచానికి చెందనో వారు కూడా ఈ ప్రపంచానికి చెందరు. సత్యంలో వారిని పవిత్రపరచు. నీ వాక్యమే సత్యం, నీవు నన్ను ఏవిధంగా పంపావో అదే విధంగా నేను వారిని ఈ లోకంలోకి పంపాను" అన్నాడు.

తరువాత ఆయన తన శిష్యుల సువార్త సేవలో తనను విశ్వసించ బోయేవారి కొరకు ప్రార్ధించాడు.

"నా ప్రార్ధన వారికోసం మాత్రమే కాదు. వారి సందేశం ద్వారా నన్ను విశ్వసించేవారి కోసం కూడా నేను ప్రార్ధిస్తున్నాను. తండ్రి! నేను నీలో, నీవు నాలో ఉన్నట్లే వాళ్ళందరు ఒకటిగా ఉండాలని ప్రార్ధిస్తున్నాను. నీవు నన్ను పంపావని ఈ ప్రపంచము నమ్మాలంటే వాళ్ళను కూడా మనలో ఐక్యము చేయుము. నీవు నాకిచ్చిన మహిమను నేను వాళ్ళకిచ్చాను. నేను వాళ్ళలో ఉన్నాను. నీవు నాలో ఉన్నావు. వాళ్ళలో సంపూర్ణమైన ఐక్యత ఉండేటట్లు చేయుము.

తండ్రి నీవు నాకు అప్పగించిన వాళ్ళు – నేను ఎక్కడ ఉంటే అక్కడ ఉండాలని కోరుకుంటున్నాను. ఈ ప్రపంచం పుట్టకముందు నుండి నన్ను ప్రేమించావు. నాకు మహిమను ఇచ్చావు. ఆ మహిమలో వాళ్ళు కూడా చూడాలని నా అభిలాష.

నీతి స్వరూపుడవగు తండ్రి! ప్రపంచానికి నీవెవరివో తెలియక పోయినా నీవు నాకు తెలుసు. నీవు నన్ను పంపావని వీళ్ళకు తెలుసు. నీవెవరో వాళ్ళకు తెలియజేశాను. తెలియజేస్తూ ఉంటాను. నాయందు నీకున్న ప్రేమ వాళ్ళయందు కూడా ఉండాలని వాళ్ళతో నేను స్వయంగా ఉండాలని నా ఉద్దేశ్యం" అన్నాడు.

✦ ✦ ✦

యేసుప్రభువు తన శిష్యులకొరకు తన కొరకు తన తండ్రిని ప్రార్ధన చెయ్యడం ముగించి తలక్రిందికి దించి, తన శిష్యులనందరిని చూచి మౌనంగా ఒలీవల తోటలోపలికి కదిలాడు.

చెట్లపొదల మాటున కూర్చున్న జాన్‌మార్కు లేచి నిలుచున్నాడు. "ఇప్పుడేమి జరుగుతుంది?" యేసుప్రభువు మాటలు కొంచెం వినబడ్డాయి, కొన్ని వినబడలేదు. ఈ రాత్రి ఏదో ప్రత్యేకత ఉంది అనుకుంటూ ముందుకు కదిలాడు.

యేసయ్య నిలిచి – యోహాను, యాకోబు, పేతురు వైపు చూచి వారిని ముందుకు కదలమని చెప్పి మిగిలిన శిష్యులతో మీరిక్కడ కూర్చుని విశ్రాంతి తీసుకోండి" అన్నాడు.

మార్కు చిన్నగా లేచాడు. ఒలీవల తోట గోడలోపల ఎనిమిది మంది శిష్యులు కూర్చున్నారు. వాళ్ళు ఏదో మాట్లాడుకుంటున్నారు. యేసు – యోహాను, యాకోబు, పేతురుతో కలిసి ఇంకొంచెం ముందుకు నడుస్తున్నాడు. కొంచెం దూరము పోయిన తర్వాత గోడ ప్రక్కగా నడుస్తూ ప్రభువు దగ్గరగా వచ్చాడు. చెట్ల గుబురులో ఆగాడు.

యేసు ఆగి ముగ్గురు శిష్యులను చూసి "నా ఆత్మ – ప్రాణం పోయేటంత దుఃఖాన్ని అనుభవిస్తుంది. ఇక్కడే కూర్చుని మెళకువతో ఉండండి" అని చెప్పి ముందుకు వెళ్తున్నాడు. పేతురు అక్కడ పెద్దరాయి ప్రక్కగా కూర్చుంటే, యాకోబు, యోహాను కూడా ఆ రాతికి అవతల దానిని ఆనుకొని కూర్చుని ప్రభువును చూస్తున్నారు. ప్రభువు ఇంకొంచెం ముందుకు భారంగా నడవలేక నడుస్తున్నవానివలె నడుస్తూ ఓ బండ మీద చేతులు చాచి తలవాల్చాడు. మార్కు జాగ్రత్తగా "ఇప్పుడు ఏమిచేస్తాడు?" అని చూస్తున్నాడు. పైన వెన్నెల పిండారబోసినట్లుగా వెలుతురు విరజిమ్ముతోంది.

ఎంతో భారముతో "అబ్బా తండ్రీ!" అని యేసు మూలగడం విన్నాడు. ఆయన ముఖమంతా చెమటతో తడచిపోయివుంది. "నీ కన్నీ సాధ్యం" అన్నాడు. మరలా – ''ఈ దుఃఖాన్ని నా వద్దనుండి తీసెయ్యి. కాని నెరవేరవలసినది నా కోరిక కాదు, నీది" అన్నాడు.

మార్కుకు ఏడుపు వచ్చింది. "ప్రభువు ఎందుకు ఇంత దుఃఖపడుతున్నాడు? ఇప్పుడు ఏమైంది? ఆయన దుఃఖానికి కారణం ఏమిటి?" గుండె బరువెక్కింది. తను కూర్చున్న ప్రదేశం ఎవరికి కనపడదు అని నిశ్చయించుకున్నాడు. అలా ఓ అరగంటసేపు ప్రభువు ఆ బండమీద తల ఆన్చి వేదనపడుతున్నాడు. తరువాత యేసు లేచి చిన్నగా యోహాను కూర్చున్న చోటికి వచ్చాడు. వాళ్ళు ముగ్గురు నిద్రపోతున్నారు.

"సీమోను! నిద్రిస్తున్నావా?" అన్నాడు. ఉలిక్కిపడి లేచాడు సీమోను.

"ఓ గంట మేలుకోలేకపోయావా?" అన్నాడు ప్రభువు.

యాకోబు వైపు చూస్తూ "మెళకువతో ఉండండి, ప్రార్థించండి" అని యోహాను వైపు చూస్తూ "అప్పుడే మీరు సైతాను ప్రేరణకు లొంగకుండా ఉంటారు" అని పేతురును చూసి "ఆత్మ సిద్ధమే! కాని శరీరంలో బలంలేదు" అని వెనుదిరిగి ఇందాక ప్రార్ధన చేసిన బండ వద్దకు వచ్చి కూర్చున్నాడు.

రెండు చేతులు బండమీగ పొడుగ్గా చాచి పెద్దగా నిట్టూర్చాడు. "నా తండ్రీ! నేను దీనిని త్రాగితేనే గాని ఇది నా యొద్ద నుండి తొలగిపోవుట సాధ్యము కాని యెడల నీ చిత్తమే సిద్ధించును గాక!" అన్నాడు. ఆయన ముఖం దించి ఉన్నది, ముఖమంతా చెమట పట్టి.

యేసు ఈ రాత్రి ఇంత వేదన పొందటానికి ఆయన పొందబోయే సిలువ మరణము గురించిన భయము కాదు. ఎందుకంటే సిలువ మరణాన్ని తప్పించుకునే సూచనలను ఆయన బాప్తీస్మము తీసుకొనిన నలభై రోజులకు సాతాను చూపించింది. ఆయన మానవుల పాపదాస్య విముక్తి – సిలువ మరణమై తన రక్తప్రోక్షణ వలననే జరుగుతుందని అందుకొరకై మానవుల యెడల ఆయనకు గల ప్రేమతో ఈ ఘడియ కొరకు సిద్ధపడ్డాడు.

తన శరీరానికి కలుగబోయే బాధల విషయము ఆయన వేదన చెందలేదు కాని, మానవుడు తొలి పాపము చేసినప్పటి నుండి ఈ భూమిమీద ఆఖరు మానవుడి యొక్క పాప భారమంతా ఆయన భరింపవలసి ఉన్నది. పాపమెరుగని ఆయన మోయలేని పాపభారము ఒక్క క్షణమైనా భరించలేడు.

ఆ పాపభారము ఆయనను కృంగదీస్తుంది. ఈ కృంగుదలలో యేసు ఏ క్షణాన్నయినా సిలువ మరణాన్ని వదిలేసి పరమునకు వెళ్ళవచ్చు. యేసును శిలువ ఎక్కకుండా చేయడం సాతానుకు ఉన్న ఒకే ఒక ఆశయం. ఆయన శరీరం మీద బలముగా పనిచేస్తున్నాడు. ఈ వేదనలో ఆశయానికి శరీరములోని నీరు అంతా చెమట రూపంలో బయటికి వస్తు కొంచెం సేపటికి చెమటకు బదులుగా నెత్తురు చుక్కలుగా శరీరంలో నుండి బయటకి వస్తోంది.

మొయ్యలేనంత బాధ తను మోస్తున్నట్లుగా నడుస్తూ – పేతురు, యోహాను, యాకోబు కూర్చున్న చోటికి వచ్చాడు. శిష్యులు ఓ బండకు ఆనుకొని నిద్రపోతున్నారు. ఆయన భారముగా నడుస్తూ వచ్చి మరలా ఆ బండవద్ద మోకరించి ప్రార్ధించసాగాడు.

అలా ప్రార్థిస్తూ ఉండగానే ఆయన ముఖం వెలగడం చూశాడు జాన్‌మార్కు. అక్కడే యేసుచుట్టూ వెలుతురు కనిపించింది. ఆయన ముఖంమీద ఉన్న చెమటఛాయల్ని ఎవరో తుడిచినట్లుగా మారిపోయాయి. దేవుని దూత పరమునుండి యేసు దగ్గరకు వచ్చి ఆయనను బలపరచినట్లుగా ఉంది. ప్రభువు సేదదీరినట్లుగా కనిపించాడు. సాతాను మీద జయము పొందాడు.

**ప్రసంగములు పత్రికలో ప్రచురణ కొరకు పంపవద్దు**

# North East West South వార్తలు

## ఇరాన్‌లో క్రైస్తవులకు 80 కొరడా దెబ్బలు

**తెహ్రాన్, ఇరాన్ 27.10.2013 :** ఇరాన్ దేశంలోని తెహ్రాన్ ప్రాంతంలోగల రాషత్ కోర్టు ప్రభువు బల్లారాధనలో పాల్గొన్నందుకు నలుగురు క్రైస్తవులకు 80 కొరడా దెబ్బల శిక్ష విధించింది.

బెహ్‌జాద్ తాలిపసంద్, మెహ్దిఒమిరి, మెహ్ది మరియు అమీర్ అనేవాళ్ళు బల్లారాధన పేరుతో (వైన్) ద్రాక్షారసం త్రాగారని కోర్టు ఈ శిక్ష విధించింది. శిక్ష ఖరారుకు ముందు తమ వాదనలు వినిపించుకోవచ్చని తెలిపింది. ఈ విషయాన్ని ప్రపంచ క్రైస్తవుల సమాఖ్య ధృడపరచింది. కోర్టు సమన్లు స్థానిక సంఘానికి అందజేయటం జరిగింది. క్రైస్తవులు తమ మత విశ్వాసాలను స్వేచ్ఛగా పాటించడానికి ఆటంకం కలిగిస్తూ ఇటువంటి చర్యలకు పాల్పడుతున్నారని క్రైస్తవ నాయకులు దీనిని ఖండించారు. ఐక్యరాజ్యసమితి లెక్కల ప్రకారం అక్టోబర్ మాసంలో ఇస్లాం నుండి క్రైస్తవ్యంలోకి మారిన వారిపై దాడులు అధికమయ్యాయని పేర్కొంది.

వర్ధిన్యూస్ కరస్పాండెంట్ జోసఫ్ డికారో సౌజన్యంతో....

## హిందుత్వంలోకి మారినందుకు క్రైస్తవ విధవరాలిపై దాడులు

**చత్తీస్‌ఘడ్ :** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కొండగావ్ ప్రాంతం కాకాడి బేడ గ్రామంలో నివశించె లక్ష్మి సోవి అనె విధవరాలిపై దాడి జరిగింది.

వివరాలు పరిశీలిస్తే 2009లో హైందత్వమునుండి క్రైస్తవ్యములోనికి మారిన లక్ష్మిని తిరిగి హిందువుగా మారాలని ఆమెపై ఒత్తిడి తీసుకొని రాబడింది. అయితే వారి బెదిరింపులు లెక్కచేయలేదని ఆగస్టు నెల 24వ తేది ఉదయం తొమ్మిదిన్నర గంటల ప్రాంతంలో వీరు, చైతు మరియు మంగ్రు అనే హైందవ అతివాద సభ్యులు దాడిచేసి క్రైస్తవ్యం విడిచి తిరిగి హైందవులుగా మారాలని ఆమెపై ఒత్తిడి తెచ్చారు. అయితె ఆ దాడిలో కూడా ఆమె మాట వినకపోయే సరికి యవ్వనురాలైన ఆమె పెద్ద కూతురుపై అత్యాచారయత్నం చేయబోగా వారు తప్పించుకొని అడవిలోకి పారిపోయారు. ఆ దాడిలో లక్ష్మి మెడపై గాయం కాగా ఆమె చెయ్యి విరిగింది. ఆమె కూడా ప్రాణ భీతితో అడవిలోకి పరుగెత్తి దాక్కుంది. ఉదయం మరికొంతమంది క్రైస్తవ నాయకుల సాయంతో తన ఇంటికి వెళ్ళగా ఆమె ఇంటిని నేలమట్టం చేసియుండటం చూశారు.

ఆమె, ఆమె బిడ్డలు వేరొక క్రైస్తవుల ఇంటిలో ఆశ్రయం పొందుతున్నారని పాస్టర్ ఎ.కె. నీతం తెలిపారు.

**కర్ణాటక :** కర్ణాటక రాష్ట్రంలోని చిక్కమంగుళూరు ప్రాంతంలో కూడా క్రైస్తవ విధవరాలి కుటుంబంపై హైందవ అతివాద గూండాలు దాడిచేశారు. పాస్టర్ టి.యస్.సురేంద్ర కథనం ప్రకారం ఆశ్రయ హౌసింగ్ ప్రాంతంలో నివశించె దొడ్డమ్మ ఆమె కుమార్తె లక్ష్మిలపై ఆగష్టు 18వ తేదీన చిన్నభోవి అతని అనుచరులు దాడిచేసి, వారిని ఈడ్చుకుంటు సమీపంలో హైందవ దేవాలయానికి తీసుకొనివెళ్ళి తిరిగి హిందువులుగా మారాలని ఒత్తిడి తెచ్చారు. వారు క్రైస్తవ విశ్వాసం వదలమని చెప్పడంతో వారిని స్పృహ తప్పేంతవరకు కొట్టారు. దుండగులు వారి ఇంటిపై దాడిచేసి దోచుకొని వెళ్ళారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ఇప్పటివరకు ఎవరిని అరెస్ట్ చేయలేదని మోసస్ మురగవేల్ అనే క్రైస్తవ లాయర్ తెలిపారు.